# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 13 సంచిక : 27 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 2 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :27 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 2 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## కూతురు రాజకీయ ఎంట్రీపై మంత్రి నారాయణ క్లారిటీ!



- తన కూతురు షరణి మేయర్‌గా పోటీ చేయదని నారాయణ స్పష్టీకరణ
- తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని వెల్లడి
- ప్రజా సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:తన కుమార్తె షరణి రాజకీయ ప్రవేశంపై వస్తున్న వదంతులకు ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ తెరదించారు. తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని, తన కుమార్తె మేయర్‌గా పోటీ చేస్తారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ, ఈ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు.తనపై ఎన్ని ఆరోపణలు వచ్చినా తాను పట్టించుకోనని మంత్రి నారాయణ అన్నారు. "కామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది"

- మిగతా 2లో

## 34% బీసీ రిజర్వేషన్లు రద్దు!

### ఏపీ స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు..




- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించే జీవోల రద్దు
- మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని హైకోర్టు స్పష్టీకరణ
- ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- వార్డుల పునర్విభజన, ఇతర అంశాలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన ధర్మాసనం

- మిగతా 2లో

## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ



- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

- మిగతా 2లో



# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

- గత ప్రభుత్వంపై రేపల్లె సభలో చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వెంటిలేటర్‌పై పెడితే, తాము ఆక్సిజన్ అందించి కాపాడామన్న సీఎం
- అమరావతిని ఎడారి, శ్మశానం అన్నారని.. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారని ఫైర్
- బీసీల రిజర్వేషన్లకు గత ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుపడిందని ఆరోపణ
- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తెలుగుదేశం పార్టీ 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, గత 'గొడ్డలి పార్టీ' ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించిందని ఆరోపించారు. "దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారు. మేము మళ్లీ 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తే, వాళ్లే కోర్టుకు వెళ్లి అడ్డుపడ్డారు. బీసీలపై ద్వేషంతోనే ఈ కుట్ర చేస్తున్నారు. అయినా మేం వెనకడుగు వేయం. రేపే సుప్రీంకోర్టుకు వెళుతున్నాం. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాడతాం" అని ఆయన స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "అప్పులు దొరక్కపోతే రాష్ట్ర ఆస్తులను తాకట్టు పెట్టారు. కనీసం మద్యపాన నిషేధం హామీని నిలబెట్టుకోకుండా, భవిష్యత్తులో 25 ఏళ్లపాటు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన దారుణమైన పరిస్థితిని సృష్టించారు. మేం అధికారంలోకి వచ్చాక ఆ అప్పుల వడ్డీ రేట్లను తగ్గించి, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి అంటే సెక్రటేరియట్‌లో కూర్చోవడం కాదని, సామాన్యుడిలా ప్రజల మధ్య ఉంటూ

- మిగతా 2లో



## నెల రోజుల్లో డీఎస్సీ 2.0

### అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

- నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు ఆదేశం
- పదో తరగతి ఫలితాల కోసం 'మిషన్ మార్క్' పకడ్బందీగా అమలు
- యూనివర్సిటీల్లో 1523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు
- స్కూల్ డ్రాపౌట్ల నివారణకు 'జీరో డ్రాప్ అవుట్ మిషన్'
- విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల గుర్తుగా ప్రతిష్ఠాత్మక గ్రంథాలయం

పెన్ పవర్ డెస్క్:నెల రోజుల్లోపు డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పోస్టింగ్ ఉత్తర్వుల జారీ వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.

- మిగతా 2లో



## బీచ్‌లో విషాదం.. ఎనిమిది మంది విద్యార్థుల మృతి

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విహారయాత్రలో భాగంగా బీచ్‌కు వెళ్లిన విద్యార్థుల్లో ఎనిమిది మంది నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుణె జిల్లాలోని ఓ ప్రైవేట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థులు, సిబ్బంది రాయ్‌గఢ్ జిల్లాలోని దివేఅగర్ బీచ్‌కు పిక్నిక్‌కు వెళ్లారు. వీరిలో 25 మంది బాలురు, 17 మంది బాలికలు, ఆరుగురు ఉపాధ్యాయులు సహా మొత్తం 48 మంది ఉన్నారు. ఈ క్రమంలోనే సముద్రంలో దిగిన ఎనిమిది మంది విద్యార్థులు నీటి

- మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లు: టీడీపీ, వైసీపీలపై విజయసాయి రెడ్డి తీవ్ర విమర్శలు

- స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను రద్దు చేసిన హైకోర్టు
- 50 శాతం కోటా పరిమితిని దాటవద్దన్న సుప్రీం నిబంధనను గుర్తు చేసిన న్యాయస్థానం
- బీసీలను టీడీపీ, వైసీపీ మోసం చేస్తున్నాయన్న విజయసాయి



పెన్ పవర్ డెస్క్:బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలుగుదేశం, వైసీపీ నాటకాలాడుతున్నాయని, ఓట్ల కోసం బీసీలను మోసం చేస్తున్నాయని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి

- మిగతా 2లో

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కు కొత్త బాస్..

### ఎండీ, సీఈవోగా అనుప్ బగ్చీ నియామకం




- ప్రస్తుత సీఈవో శశిధర్ జగదీశన్ స్థానంలో నియామకం
- అక్టోబర్ 27 నుంచి మూడేళ్ల పాటు పదవిలో కొనసాగింపు
- బగ్చీ నియామకానికి ఆమోదం తెలిపిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- గతంలో ఐసీఐసీఐ గ్రూప్‌లో కీలక పదవుల్లో పనిచేసిన అనుభవం

- మిగతా 2లో



## ఫిల్మ్ ఛాంబర్‌లో హైడ్రామా

### ఫెడరేషన్ పెద్దలతో జానీ మాస్టర్ భార్య సుమలత వాగ్వాదం..

- ఫిల్మ్ ఛాంబర్ వద్ద సుమలత తీవ్ర వాగ్వాదం
- సమావేశంలోకి తనను అనుమతించకపోవడంపై ఆగ్రహం
- సుమలత నాయకత్వంలోని కార్యవర్గాన్ని రద్దు చేసిన ఫెడరేషన్
- అక్టోబర్ 18న డాన్సర్స్ అసోసియేషన్‌కు కొత్త ఎన్నికల ప్రకటన
- జానీ మాస్టర్‌పై సహాయ నిరాకరణ కొనసాగిస్తున్నట్లు స్పష్టీకరణ

- మిగతా 2లో

## రిత్రకు జీవం: నిజాంలు నీళ్లు తాగిన బావికి హైడ్రా పునరుజ్జీవం

- పాతబస్తీలోని చారిత్రక బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు కింద ఉన్న పురాతన బావి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరణ పనులు ప్రారంభం
- నిజాంల కాలంలో ఔషధ గుణాలున్న నీటిని అందించిన బావిగా ప్రత్యేక గుర్తింపు
- వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపకల్పన

- మిగతా 2లో



## కావాలంటే ఇప్పుడే నన్ను అరెస్ట్ చేసుకోండి: ఫడ్నవీస్‌కు అభిజీత్ దీప్కే సవాల్



- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహి అని ఆరోపణ
- అక్టోబర్ 2 నుంచి ముంబైలో ఆందోళనలకు పిలుపు
- పోలీసుల అనుమతి అవసరం లేదని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్టోబర్ 2 నుంచి తమ పార్టీ తలపెట్టిన ఆందోళనల నేపథ్యంలో, వ్యూహాత్మక తప్పులు చేయవద్దని ఆయన ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. ? కావాలంటే తనను ఇప్పుడే అరెస్ట్ చేయాలని ఆయన సవాల్ విసిరారు.గురువారం ముంబైలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీప్కే మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ)

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో డీఎస్సీ 2.0

- మొదటి పేజి తరువాయి

ఏపీ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను దేశం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని, ఇతర రాష్ట్రాలు మన విధానాలను అనుసరించేలా సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు.

పాఠశాల విద్యలో కీలక సంస్కరణలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బడి మానేసే పిల్లల సమస్యపై సింగపూర్ హోంమంత్రి షణ్ముగం చేసిన సూచనలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' చేపట్టాలని సూచించారు. డ్రాపౌట్ల నివారణలో సమాజంలోని పెద్దలను, స్థానిక ప్రముఖులను భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఉన్నత విద్యారంగంపై కూడా సమీక్షించిన లోకేశ్, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిందని, డిసెంబరులో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. రాష్ట్రంలో పలు ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, వాటికి అవసరమైన భూమిని గుర్తించాలని మంత్రి సూచించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీ భాగస్వామ్యంతో ఒక ప్రతిష్ఠాత్మక గ్రంథాలయాన్ని నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కావాలంటే ఇప్పుడే నన్ను అరెస్ట్ చేసుకోండి: ఫడ్నవీస్‌కు అభిజీత్ దీప్కే సవాల్

- మొదటి పేజి తరువాయి

జ్ఞానేశ్ కుమార్‌ను "దేశద్రోహి"గా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించారని, వారంతా రోడ్లపైకి వస్తే జ్ఞానేశ్ కుమార్ బాస్‌ల రాజీనామాను కూడా ప్రజలు డిమాండ్ చేస్తారని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక సవరణ జాబితాను నిలిపివేసి, 2005 ఓటర్ల జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలని దీప్కే డిమాండ్ చేశారు. ఆందోళనకారులను మూడు రోజుల పాటు జైల్లో పెడతామన్న ఫడ్నవీస్ వ్యాఖ్యలపై స్పందిస్తూ, "నన్ను మూడు రోజులు కాదు, మూడు నెలల పాటు జైల్లో పెట్టండి, నేను మళ్లీ మళ్లీ వీధుల్లోకి వస్తూనే ఉంటాను" అని అభిజీత్ దీప్కే ఘాటుగా బదులిచ్చారు. నిరసనలకు పోలీసుల అనుమతి అవసరం లేదని, స్వాతంత్య్ర పోరాట సమయంలో మహాత్మా గాంధీ బ్రిటిష్ వారి అనుమతి అడగలేదని గుర్తుచేశారు. "శివాజీ పార్కులో ఫడ్నవీస్ ఓట్ల కోసం సభ నిర్వహించగలిగినప్పుడు, మేమెందుకు అదే వేదికపై నిరసన తెలపకూడదు?" అని ఆయన ప్రశ్నించారు. అక్టోబర్ 4న ప్రతిపక్షాలు నిర్వహించే ఉమ్మడి ఆందోళనకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని దీప్కే ప్రకటించారు. తాను దేశవ్యాప్త పర్యటనలో ఉన్నప్పటికీ, సీజేపీ కార్యకర్తలు ముంబైలో భారీ సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. తన రూ. 30,000 విలువైన బూట్లపై వస్తున్న విమర్శలపై స్పందిస్తూ, తనకు స్తోమత ఉన్నందున వాటిని కొనుగోలు చేశానని, అదొక ఫ్యాన్ మూమెంట్ మాత్రమేనని కొట్టిపారేశారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

- మొదటి పేజి తరువాయి

వారి కష్టాలు తీర్చడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు.

**అమరావతి జోలికెళితే మసైపోతారు!**

రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టులను గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నాశనం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. "సైబరాబాద్‌ను నిర్మించిన అనుభవంతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనుకుంటే, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ నాటకాలకు తెరలేపారు. అమరావతిని ఎడారి, శ్మశానం అంటూ సర్వనాశనం చేశారు. కానీ రైతుల త్యాగాలు, ముక్కోటి దేవతల ఆశీస్సులతో అమరావతి నిలబడింది. ఇకపై అమరావతిని ఒక్క ఇంచు కూడా ఎవరూ కదిలించలేరు. ఆ ప్రయత్నం చేస్తే మసి అయిపోతారు" అని తీవ్రంగా హెచ్చరించారు. అదేవిధంగా, పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో ముంచేశారని, తాము మళ్లీ దాన్ని బాగుచేసి వచ్చే ఏడాది మార్చి నాటికి ఫేజ్-1 పూర్తి చేసి కృష్ణా నదికి నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో నిర్మాణాత్మక పోటీతత్వం ఉండాలి గానీ, గత ప్రభుత్వంలో కుట్రతత్వం మాత్రమే ఉందని చంద్రబాబు విమర్శించారు. "మేం పరిశ్రమలు తెస్తే, వాళ్లు పారిశ్రామికవేత్తలను తరిమికొట్టారు. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. వ్యాన్‌పిక్ వంటి ప్రాజెక్టులను అవినీతితో నాశనం చేసి, ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇప్పుడు సీబీఐ, ఈడీ కేసుల్లో ఇరుక్కున్నారు. మేం రోడ్లు వేస్తే వాళ్లు గుంతలు తవ్వారు. పట్టాదారు పాసుపుస్తకాలపై, సర్వే రాళ్లపై కూడా వాళ్ల బొమ్మలు వేసుకొని రూ.800 కోట్లు దుర్వినియోగం చేశారు" అని ఆరోపించారు. వీటన్నింటినీ సరిచేసి, భూ సమస్యలకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.

**పాలనలో మార్పులు, అభివృద్ధి మంత్రం**

తాము కేవలం బటన్ నొక్కి డబ్బులు పంచే ప్రభుత్వం కాదని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శి కుటుంబాలు, బంగారు కుటుంబాల పేరిట ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. 'ఆరోగ్యం, ఆదాయం, ఆనందం' అనే మూడు సూత్రాలతో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో సాధిస్తామని చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

**మోదీ, పవన్‌తో కలిసే హామీ ఇచ్చాం!**

2024 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రజల వద్దకు వచ్చామని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తుచేశారు. ఆ నమ్మకంతోనే ప్రజలు కూటమికి 54% ఓట్లు, 94% సీట్లతో చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని తాము బాధ్యతగా స్వీకరించామని, ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ ప్రజలకు సేవకులే తప్ప పెత్తందారులు కాదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. రైల్వే స్టేషన్‌లో టీ అమ్మిన ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి, తన సమర్థతతో దేశ ప్రధాని స్థాయికి ఎదిగారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ నిలిచారని పేర్కొన్నారు.

నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఎన్నో విజయాలు సాధిస్తోందని, ఆ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 2024లో లభించిన చారిత్రక తీర్పు వెనుక ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో ఉన్న మైత్రి కీలక పాత్ర పోషించిందని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 34% బీసీ రిజర్వేషన్లు రద్దు!

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 104, 1065లను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఈ జీవోలు ఉల్లంఘిస్తున్నాయని స్పష్టం చేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు, వార్డుల పునర్విభజన, ఎన్నికల వాయిదా తదితర అంశాలపై దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించడం వల్ల మొత్తం రిజర్వేషన్ల కోటా 50 శాతాన్ని దాటుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, రిజర్వేషన్లు 50 శాతం లోపే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ సదరు జీవోలను కొట్టివేసింది. అదే సమయంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేసింది. వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. 'సర్' ప్రక్రియ పూర్తయ్యాకే ఎన్నికలు జరపాలంటూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు, బీసీ జనాభా గణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలను కూడా కోర్టు కొట్టివేసింది. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సైతం తోసిపుచ్చింది. మొత్తం మీద ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి హైకోర్టు నిరాకరించింది. కేవలం రిజర్వేషన్ల శాతాన్ని మాత్రమే సమీక్షించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో స్థానిక పోరుకు అడ్డంకులు తొలగిపోయాయి. అయితే, ఇప్పుడు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలా ముందుకు వెళుతుంది? కోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి లోబడి కొత్త ఫార్ములాను ఎలా రూపొందిస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది. కోర్టు ఆదేశాల మేరకు ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండటంతో ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెరిగింది.

# ఫిల్మ్ ఛాంబర్‌లో హైడ్రామా: ఫెడరేషన్ పెద్దలతో జానీ మాస్టర్ భార్య సుమలత వాగ్వాదం..

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో వివాదం రాజుకుంది. డాన్సర్స్ అసోసియేషన్‌లో నెలకొన్న విభేదాలు తారాస్థాయికి చేరాయి. గురువారం హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని ఫిల్మ్ ఛాంబర్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలుగు ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం జరుగుతుండగా, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ భార్య సుమలత లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, ఆమెను లోనికి అనుమతించకపోవడంతో ఫెడరేషన్ పెద్దలతో ఆమె తీవ్ర వాగ్వాదానికి దిగారు. డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన తనను కీలక సమావేశానికి పిలవకపోగా, కనీసం లోపలికి కూడా రానివ్వకపోవడంపై సుమలత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ నాయకులు తమ సంఘం ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారంటూ ఫిల్మ్ ఛాంబర్ బయట ఆందోళన చేపట్టడంతో అక్కడ గందరగోళం ఏర్పడింది.

ఇదిలా ఉండగా, ఇటీవల డాన్సర్స్ అసోసియేషన్‌లో తలెత్తిన వివాదాల నేపథ్యంలో సుమలత నేతృత్వంలోని కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు ఫెడరేషన్ ప్రకటించింది. అంతేకాకుండా, అక్టోబర్ 18న అసోసియేషన్‌కు కొత్తగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. అయితే, ఫెడరేషన్ తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయం చట్టవిరుద్ధమని, తమను కావాలనే అణచివేస్తున్నారని సుమలత వర్గం ఆరోపిస్తోంది.

మరోవైపు, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై గతంలో విధించిన 'సహాయ నిరాకరణ' నిర్ణయాన్ని కొనసాగిస్తున్నట్లు ఫెడరేషన్ తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో డాన్సర్స్ అసోసియేషన్ వివాదం మరింత ముదురుతోంది. ఫెడరేషన్ చర్యలపై న్యాయపరంగా పోరాడతామని సుమలత, జానీ మాస్టర్ మద్దతుదారులు హెచ్చరిస్తున్నారు.

# రిత్రకు జీవం: నిజాంలు నీళ్లు తాగిన బావికి హైడ్రా పునరుజ్జీవం

హైదరాబాద్ నగరం అంటే కేవలం కాంక్రీట్ జంగిల్ కాదు, అడుగడుగునా చారిత్రక వైభవానికి, సాంస్కృతిక వారసత్వానికి నిలువుటద్దం. ముఖ్యంగా పాతబస్తీ గల్లీల్లో తిరిగితే శతాబ్దాల నాటి కథలు మనల్ని పలకరిస్తాయి. అలాంటి ఓ అద్భుతమైన చారిత్రక కట్టడానికి ఇప్పుడు పునరుజ్జీవం లభిస్తోంది. శివరాంపల్లిలోని 356 ఏళ్ల నాటి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ఇటీవలే పునరుద్ధరించి నగరానికి ఓ మణిహారంగా అందించిన 'హైడ్రా', ఇప్పుడు అదే చెరువు కింద ఉన్న ఓ పురాతన ఊట బావికి ప్రాణం పోస్తోంది. నిజాం నవాబులు సైతం ఔషధ గుణాలున్నాయని భావించి ఈ బావి నీరు తాగినట్టు చరిత్ర చెబుతోంది. అంతటి విశిష్టత కలిగిన ఈ బావి, కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో హైడ్రా దీని పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది.

**సీఎం ఆదేశాలతో వేగంగా అడుగులు**

గత మార్చి 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ సమయంలోనే చెరువుకు ఆనుకుని ఉన్న ఈ చారిత్రక బావి ప్రాముఖ్యతను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీని చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి, తక్షణమే బావిని పునరుద్ధరించాలని ఆదేశించారు. దీంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. చెరువు అభివృద్ధి పనులను విజయవంతంగా పర్యవేక్షించిన 'విమోస్ టెక్నోక్రాట్స్' సంస్థకే ఈ బావి పునర్నిర్మాణ బాధ్యతలను కూడా అప్పగించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతుండగా, మరో రెండు, మూడు నెలల్లో ఈ బావి పూర్వ వైభవాన్ని సంతరించుకోనుంది.

**ఘనమైన చరిత్ర.. మరుగునపడిన వైభవం**

ఒకప్పుడు వంద ఎకరాల్లో విస్తరించిన బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు, కాలక్రమేణా కబ్జాలకు గురై కేవలం 4 ఎకరాలకు పరిమితమైంది. దీనిపై దృష్టి సారించిన హైడ్రా, హెచ్ఎండీఏ లెక్కల ప్రకారం 17 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విడిపించి చెరువుకు జీవం పోసింది. ఈ చెరువు కింద 1.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊట బావికి కూడా అంతే ఘనమైన చరిత్ర ఉంది. మూడవ నిజాం సికందర్ జా పాలనలో (సుమారు 1770) ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ రుక్న్-ఉద్-దౌలా పేరు మీదుగా ఈ చెరువును నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. చెరువు పరిసరాల్లోని ఔషధ మొక్కల వేర్ల నుంచి ప్రవహించే నీరు, సహజ సిద్ధంగా వడపోతకు గురై ఈ బావిలోకి చేరేదని, అందువల్ల ఈ నీటికి అద్భుతమైన ఔషధ గుణాలుండేవని చరిత్రకారులు చెబుతారు. ఈ స్వచ్ఛమైన నీటిని నిజాం పాలకులు తాగేవారని, ఎడ్ల బండ్లపై సుదూర ప్రాంతాలకు, చివరకు లండన్‌కు కూడా తరలించినట్లు కథలు ప్రచారంలో ఉన్నాయి. కానీ కాలక్రమేణా ఈ బావి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, మట్టితో నిండిపోయి తన నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయింది.

**వారసత్వ సంపద పరిరక్షణే లక్ష్యం**

హైడ్రా ఈ బావి పునరుద్ధరణను కేవలం ఒక కట్టడాన్ని బాగుచేయడంగా కాకుండా వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనం అనే మూడు అంశాల సమన్వయంగా భావిస్తోంది. నిర్లక్ష్యానికి గురైన ఈ చారిత్రక సంపదను తిరిగి ప్రజలకు అందించి, భవిష్యత్ తరాలకు నగర జల నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని హైడ్రా అధికారులు తెలిపారు. బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు, దాని కింద ఉన్న ఔషధ గుణాల బావి.. ఇవి హైదరాబాద్‌లోని ప్రకృతి ఆధారిత వైద్య విధానాలకు, నీటి సంరక్షణ జ్ఞానానికి నిలువెత్తు సాక్ష్యాలు. ఈ పునరుద్ధరణతో ఆనాటి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించే ప్రయత్నం జరుగుతోంది.

# కూతురు రాజకీయ ఎంట్రీపై మంత్రి నారాయణ క్లారిటీ!

- మొదటి పేజి తరువాయి

అంటూ తనపై విమర్శలు చేస్తున్న వారిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాను ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. అంతకుముందు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి నారాయణ వివరించారు. గత రెండేళ్లలో రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో వేలాది మందికి శాశ్వత నివాస ధ్రువీకరణ పట్టాలు అందించామని చెప్పారు. నెల్లూరులో ఇప్పటికే 1,450 మందికి పట్టాలు ఇచ్చామని, త్వరలోనే మరో 1,250 మందికి అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బీచ్‌లో విషాదం.. ఎనిమిది మంది విద్యార్థుల మృతి

- మొదటి పేజి తరువాయి

లోతు, ప్రవాహాన్ని అంచనా వేయలేక కొట్టుకుపోయారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన సహాయక బృందాలు.. ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశాయని పోలీసులు తెలిపారు.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కు కొత్త బాస్..

దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీకి నూతన సారథి రానున్నారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా అనుప్ బగ్చీని నియమిస్తున్నట్లు బ్యాంక్ బోర్డు ప్రకటించింది. ప్రస్తుత ఎండీ, సీఈవో శశిధర్ జగదీశన్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. అనుప్ బగ్చీ నియామకంతో పాటు ఆయన వేతన ప్యాకేజీకి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అక్టోబర్ 1న ఆమోదం తెలిపింది. ఆయన 2026 అక్టోబర్ 27 నుంచి మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. బగ్చీ పదవీకాలం 2029 అక్టోబర్ 26న ముగుస్తుంది. ప్రస్తుత సీఈవో శశిధర్ జగదీశన్ పదవీకాలం 2026 అక్టోబర్ 26తో ముగియనున్న నేపథ్యంలో ఈ నియామకం ఖరారైంది. ఐఐటీ కాన్పూర్, ఐఐఎం బెంగళూరు పూర్వ విద్యార్థి అయిన అనుప్ బగ్చీకి బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. గతంలో ఆయన ఐసీఐసీఐ గ్రూప్‌లో పలు కీలక పదవుల్లో పనిచేశారు. ప్రస్తుతం ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవోగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ ఎండీ, సీఈవోగానూ ఆయన సేవలందించారు. బ్యాంకింగ్ రంగంలో అపార అనుభవం కలిగిన బగ్చీ నాయకత్వంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మరింత పురోగతి సాధిస్తుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# బీసీ రిజర్వేషన్లు: టీడీపీ, వైసీపీలపై విజయసాయి రెడ్డి తీవ్ర విమర్శలు

- మొదటి పేజి తరువాయి

విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను హైకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించేలా ఉన్నాయని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలను హైకోర్టు కొట్టివేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ తీర్పుపై విజయసాయి రెడ్డి స్పందిస్తూ... రెండు పార్టీలు ఇదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. "చట్టపరంగా నిలబడవని తెలిసి కూడా రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటేలా ప్రభుత్వం జీవోలు ఇవ్వడం, ఆ తర్వాత దానికి వ్యతిరేకంగా వెనువెంటనే కోర్టుల్లో కేసులు వేయించడం వీరికి పరిపాటిగా మారింది" అని ఆయన ఆరోపించారు. ఈ విధంగా బీసీలను మభ్యపెట్టి, కోర్టు తీర్పులు రాగానే ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# పాడేరు సబ్ కలెక్టర్‌గా చిరంజీవి సాహిత్ బాధ్యతల స్వీకరణ

**కలెక్టర్, జేసీలను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సబ్ కలెక్టర్**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, పెన్ పవర్, అక్టోబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సబ్ కలెక్టర్‌గా కనాల చిరంజీవి నాగ వెంకట సాహిత్, ఐఏఎస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, ఐఏఎస్‌ను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నూతన సబ్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పాడేరు సబ్ డివిజన్ పరిధిలో ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో పాడేరు సబ్ డివిజన్ పరిధిలో పరిపాలనను



మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# స్వచ్ఛ అవార్డుల్లో విశాఖ జోరు



**వివిధ విభాగాల్లో జిల్లాకు చెందిన సంస్థలు, వ్యక్తులకు గుర్తింపు**

**జీవీఎంసీ, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్‌స్టేషన్, దేవస్థానం, హోటల్‌కు అవార్డులు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 01 :** స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్--2026లో విశాఖపట్నం జిల్లాకు పది పురస్కారాలు దక్కాయి. స్వచ్ఛత, పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం, విద్య, ప్రజా రవాణా, పర్యావరణ పరిరక్షణ తదితర విభాగాల్లో విశేష సేవలు అందించిన సంస్థలు, వ్యక్తులను ఈ అ వార్డులకు ఎంపిక చేశారు. అక్టోబర్ 2న విజయ వాడలోని ఏ--కన్వెన్షన్‌లో నిర్వహించే కార్యక్ర మంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేయనున్నారు. జిల్లా నుంచి అవార్డులకు ఎంపికైన వారిలో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎం సీకి రెండు విభాగాల్లో గుర్తింపు లభించింది. స్వ చ్ఛ మున్సిపాలిటీల విభాగంలో, స్వచ్ఛ ప్రభు త్వ సంస్థల విభాగంలో జీవీఎంసీ అవార్డులకు ఎంపికైంది.

జీవీఎంసీ -- స్వచ్ఛ మున్సిపాలిటీల విభాగం. జెడ్పీహెచ్‌ఎస్ చంద్రంపాలెం -- స్వచ్ఛ పాఠశాలల విభాగం. సీహెచ్‌సీ పెందుర్తి -- స్వచ్ఛ ఆసుపత్రుల విభాగం, యూపీహెచ్‌సీ చిన్నము షిడివాడ -- స్వచ్ఛ ఆసుపత్రుల విభాగం

ద్వారకా బస్‌స్టేషన్ -- స్వచ్ఛ బస్‌స్టేషన్ల విభాగం

జీవీఎంసీ -- స్వచ్ఛ ప్రభుత్వ సంస్థల విభాగం

చిన్నాపురం విలేజ్ ఆర్గనైజేషన్ -- స్వచ్ఛ గ్రామ సంస్థల విభాగం,వై. నాగరాజు, జీవీఎంసీ వెస్ట్ జోన్ -- స్వచ్ఛతా వారియర్స్ విభాగం,శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, సింహాచలం -- స్వచ్ఛ దేవాలయాలు, ఆధ్యాత్మిక సంస్థల విభాగం. నోవోటెల్ విశాఖపట్నం వరుణ్ బీచ్ -- స్వచ్ఛ హోటల్స్ విభాగం

అవార్డులు జిల్లాకు గర్వకారణం: కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

స్వచ్ఛత, పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం, విద్య, ప్రజా రవాణా, పర్యావరణ పరిరక్షణ తదితర రంగా ల్లో విశాఖపట్నం జిల్లాకు చెందిన సంస్థలు, వ్య క్తులు చేసిన కృషికి ఈ అవార్డులు గుర్తింపుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఒకేసారి జిల్లాకు పది అవార్డులు లభించడం గర్వకారణమన్నారు. స్వచ్ఛత రం గంలో సాధించిన ఈ గుర్తింపును స్ఫూర్తిగా తీసు కుని జిల్లాను మరింత ప్రగతిపథంలో నడిపేందు కు సమష్టిగా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నా రు. అవార్డులకు ఎంపికైన సంస్థలు, వ్యక్తులకు ఆయన అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### కేంద్రంపై కూటమి ప్రభుత్వం ఒత్తిడి తేవాలి: వరుదు కల్యాణి

**విశాఖ, పెన్ పవర్, అక్టోబర్ 01 :** బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయా లన్న చిత్తశుద్ధి కూటమి ప్రభుత్వానికి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ, రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు వరుదు కల్యాణి డిమాండ్ చేశారు. అవసరమై తే కూటమి ఎంపీలు రాజీనామా చేసి చట్టం కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. విశాఖలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, 34 శాతం రిజర్వేషన్లకు ఉన్న న్యాయ, రాజ్యాంగపరమైన పరిమితులను అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టా లని కోరారు. మంజునాథ, రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ల నివేదికలపై ప్రభుత్వం తీసుకున్న చర్య లను వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ వైఖరిని గ్రామగ్రామాన ప్రజలకు వివరిస్తామని తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం ప్రాతి నిధ్యం కల్పించాలని కోరారు. జగన్ హయాంలో బీసీల కోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామ ని, డీబీటీ, నాన్-డీబీటీ ద్వారా మొత్తం రూ.1,73,109 కోట్లను అందించామని పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ పూర్తయి తుది జాబితా ప్రకటించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కల్యాణి కోరారు. సవరించిన తుది జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే పారదర్శకత పెరిగి, అనవ సర వివాదాలకు అవకాశం ఉండదన్నారు.

## స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవం నేడు



**జిల్లాలో 68 మంది, సంస్థలకు అవార్డులు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 01 :** స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో విశాఖపట్నం జిల్లా సాధిస్తున్న ప్రగతికి రాష్ట్రస్థా యిలో గుర్తింపు లభించడం అభినందనీయమ ని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అన్నారు. స్వచ్ఛతను ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శుక్రవారం సా యంత్రం జిల్లాస్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదా నోత్సవం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపా రు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధి కారులు, వివిధ శాఖల అధికారులు హాజరుకా నున్నారు. జిల్లాలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 68 మంది అవార్డు గ్రహీత లు, సంస్థలను స్వచ్ఛాంధ్ర అవార్డులకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్వయం సహాయక సమాఖ్యలు, విలేజ్ ఆర్గనైజేషన్లు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రా లు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, రైతు బజార్లు, వసతి గృహాలు, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, స్వచ్ఛతా యోధులు, గ్రీన్ అంబాసిడర్లు తదితర విభాగాల్లో అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే స్వచ్ఛ నివాస పాఠశాల, స్వచ్ఛ కాలనీ, స్వచ్ఛ పర్యాట క ప్రదేశం/హెరిటేజ్ సైట్, స్వచ్ఛ పార్కులు అర్బ న్ గ్రీన్ స్పేసెస్, స్వచ్ఛ దేవాలయాలు, వేస్ట్ మేనే జ్‌మెంట్‌లో ఉత్తమ స్టార్టప్, స్వచ్ఛ హోటల్, స్వ చ్ఛ రథం, స్వచ్ఛ కమ్యూనిటీ సోక్ పిట్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ తదితర విభాగాల్లో నూ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని, అందరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# రిజర్వేషన్లలో రాజకీయ జోక్యం సహించం

**నిబంధనలు ఉల్లంఘిస్తే అధికారులే బాధ్యత వహించాలి**

**చట్టపరంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడతాం కెకె రాజు**

**విశాఖ, పెన్ పవర్, అక్టోబర్ 01 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియను ప్రభుత్వ చట్టా లు, ఎన్నికల నిబంధనలు, అధికారిక మార్గద ర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వ హించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖప ట్నం జిల్లా అధ్యక్షుడు కెకె రాజు డిమాండ్ చేశా రు. రిజర్వేషన్ల ప్రక్రియలో రాజకీయ జోక్యానికి ఎలాంటి తావు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఎంపీలు, శాసనసభ్యులు, మంత్రులు లేదా ఇతర రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లోబ డి ఎవరికైనా అనుకూలంగా రిజర్వేషన్లను మా ర్చే ప్రయత్నాలు జరిగితే తీవ్రంగా వ్యతిరేకిస్తామ ని తెలిపారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా రాజ్యాంగం, చట్టాలు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. రిజర్వేషన్లను వ్యక్తులు, రాజకీయ నాయకులు లేదా ఏదైనా పార్టీ ప్రయో జనాలకు అనుగుణంగా కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన చట్టబద్ధమైన ప్రమాణాలు, అధికా రిక జనాభా గణాంకాలు, ఓటర్ల వివరాలు, సా మాజిక వర్గాల గణాంకాలు, మహిళా ఓటర్ల వివరాలను ఆధారంగా చేసుకుని నిర్ణయించా లని కెకె రాజు కోరారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 120 వార్డుల విభజనకు సంబంధించిన వివరాలను ఇప్పటికే అధికారికంగా విడుదల చేసిన నేపథ్యంలో, ప్రతి వార్డుకు సంబంధించిన జనాభా, ఓటర్ల సంఖ్య, మహిళా ఓటర్లు, వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబం ధించిన అధికారిక గణాంకాలను పరిగణనలోకి తీసుకుని రిజర్వేషన్లను ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల తుది ప్రకటనకు ముందే సంబంధిత వివరాలను ప్రజలకు అందు బాటులో ఉంచాలని, ఏ వార్డుకు ఏ రిజర్వేషన్ కేటాయించనున్నారనే అంశంపై ముందస్తు నిబంధనలు, అధికారిక గణాంకాలను స్పష్టంగా వెల్లడించాలని కోరారు. అధికారికంగా విడుద లైన గణాంకాలు, నిబంధనలకు భిన్నంగా రిజ ర్వేషన్లను రూపొందించే ప్రయత్నాలు జరిగితే ప్రశ్నిస్తామని కెకె రాజు తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లకు అనుగుణంగా రిజర్వేషన్లలో మార్పు లు చేయాలని అధికారులపై ఒత్తిడి తీసుకురా వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నా రు. కొంతమంది రాజకీయ నాయకులు ఫోన్ల ద్వారా తమకు అనుకూలంగా వార్డుల రిజ ర్వేషన్లను ఖరారు చేయాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు సన్నద్ధం కావాలనే ఉద్దేశంతో రిజర్వేషన్ల ప్రక్రియ ను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగితే ప్రజా స్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసం దెబ్బతింటుందని అన్నారు. ఇటీవల వార్డుల పునర్విభజన విషయంలో కూడా పరిపాలనా సౌలభ్యం, ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా నిర్ణయాలు తీసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయని కెకె రాజు పేర్కొన్నారు. అదే విధంగా రిజర్వేషన్ల విషయంలోనూ రాజకీయ ఒత్తిళ్లకు లొంగి నిర్ణయాలు తీసుకుంటే ప్రజల తరఫున చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం చేస్తామని తెలిపారు. అధికారులు తమ అధికారాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సంబంధిత నిర్ణయాలకు భవిష్యత్తులో బాధ్యత వహించాల్సి ఉంటుంద ని కెకె రాజు హెచ్చరించారు. తప్పులు జరిగితే చట్టపరమైన చర్యలు కోరడంతో పాటు ప్రజా స్వామ్య పద్ధతుల్లో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

"పదవులు శాశ్వతం కావు.. కానీ రాజ్యాంగం, చట్టాలు శాశ్వతం. రాజకీయ నాయకుల ఆదేశాల కంటే రాజ్యాంగం, ఎన్నికల నిబంధన లు, ప్రజల ప్రయోజనాలకే అధికారులు ప్రాధా న్యత ఇవ్వాలి. రిజర్వేషన్ల ప్రక్రియలో ఎలాంటి



అక్రమాలకు, రాజకీయ జోక్యానికి తావులేకుం డా పారదర్శకంగా వ్యవహరించాలి" అని కెకె రాజు డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ చేసిన ఏఎంసీ డైరెక్టర్

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 1:** గూడెంకొత్తవీధి మండలం రింతాడ పంచాయతీలో గురువారం ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ముట్టడం శరబన్నదొర, నాగేశ్వరరావు, రామన్న పడాల్ తదితరులు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం పెన్షన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతి నెలా పెన్షన్లు అందించడం ద్వారా సామాజిక భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రతి నెల ఒకటో తారీకు అంటే భరోసా పెన్షన్ పండగే

- వితంతులకు వృదులకు 4000 దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు 10000 వికలాంగులకు 6000 పెన్షన్లు అందజేత.




**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 1** : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసాల పెన్షన్లు కూటమి ప్రభుత్వ నాయకులు పెన్షన్ లబ్ధిదారులకు ఇంటికి తీసుకెళ్ళి అందించారు దీంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అరకు నియోజకవర్గం తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు సిరాగం సూర్యకాంతం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వృద్ధుల్ని వికలాంగులను దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని కూడా గుర్తుపెట్టుకుంటుందని ఏ ఆసరా లేని వారికి ప్రభుత్వం ఆదుకుంటుందని ఆమె అన్నారు అంతేకాకుండా వితంతులకు మరియు వృదులకు 4000 వికలాంగులకు 6000 దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారికి 10000 ప్రభుత్వం పెన్షన్ ద్వారా అందజేస్తుందని తద్వారా వయసు పైబడిన వారు గాని వికలాంగులు గాని దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారి గాని ఎవరిమీద ఆధారపడి బ్రతకలిసిన అవసరం లేదని వారికి ప్రభుత్వం మనోధైర్యం మరియు ఆర్థిక సహాయం పెన్షన్ రూపంలో అందిస్తుందని ఆమె అన్నారు లబ్ధిదారులు ప్రతినెల మొదటి తారీకునే అందుకోవడంతో వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర సత్యవతి తెలుగుదేశం సీనియర్ నాయకులు లక్ష్మయ్య పీసా కమిటీ ప్రధాన కార్యదర్శి జన్ని వెంకటరమణ సమ్మిరెడ్డి కొండలరావు మరియు కూటమి నాయకులు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి వంట మాస్టర్లు.

- కేజీబీవీ లో చదివితే భవిష్యత్తులో విద్యార్థులు మంచి చేయి తిరిగిన. వంట మాస్టర్ లే.



**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 1** : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో 10 వ తరగతి పిల్లల చేత తెల్లవారుజాము సుమారు 3 గంటల నుంచి వంట పనులు చేయిస్తున్న ప్రిన్సిపాల్, చదువు కునే సమయం లో వంట పనులు చేయడం వలన రిజల్ట్ తగ్గుతున్నాయి ఎందుకు వంట పనులు చేయిస్తున్నారు అని అడిగిన ఉపాధ్యాయిని లను అన్యాయంగా. డెప్యూటేషన్ చేయించిన ప్రిన్సిపాల్. ఈ విషయం పై జీసీడిఓ మేడం కు టీచర్స్ చెప్పగా అవును నేనే వంట పనులలో సహాయం చేయమని చెప్పెను వంట చేసే వర్కర్స్ తక్కువగా ఉన్నారు అందుకే పిల్లలను సహాయం చేయమన్నాను అని చెప్పేరు అధికారులే ఇలా మాట్లాడితే ఇంకెవరికి చెప్పాలి రిజల్ట్ తగ్గితే మాత్రం టీచర్స్ ని బాద్యులు చేస్తున్నారు. అంతే కాకుండా 10 వ తరగతి పిల్లలు రాత్రి వేళల్లో బయటకు వెళ్ళిపోయి మరుసటి రోజు ఉదయం వస్తున్నారు ఆ విషయం ప్రిన్సిపాల్ కి తెలియజేసిన పిల్లలని ఏమి అనకుండా టీచర్స్ నే తిడుతుంది. పిల్లల భవిష్యత్ దృష్ట్యా ప్రిన్సిపాల్ ని ప్రశ్నించిన టీచర్స్ ని అన్యాయంగా చేసిన డెప్యూటేషన్ రద్దుచేయాలి.

## పండగ వాతావరణాన్ని అలుముకున్న వైఎస్ఆర్సీపి ఐడి కార్డులు పంపిణీ

- హుకుంపేట మండలం వైఎస్ఆర్సీపి అధ్యక్షుడు పాంగి అనిల్ అధ్యక్షతన ఐడి కార్డులు పంపిణీ
- రానున్న రోజుల్లో వైయస్సార్సీపి కార్యకర్త మృతి చెందుతే ఐదు లక్షలు ఆర్థిక సహాయం



**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 1** : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం. బాకూరు సెగ్మెంట్ లో ఐడి కార్డుల పంపిణీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశాల మేరకు, హుకుంపేట మండల అధ్యక్షులు పాంగి అనిల్ ఆధ్వర్యంలో గ్రామ కార్యకర్తలకు, నాయకులకు పార్టీ ఐడి కార్డులు పంపిణీ చేశారు కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు ఇది జగనన్న ఇచ్చిన గౌరవ గుర్తింపు అని, వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ కార్యకర్తలు ఏదైనా ప్రమాద వస్తు మృతి చెందిన వారికి.500000/-రూపాయలు ఇవ్వడానికి వర్తిస్తుంది రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని మండల అధ్యక్షులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిరి రవిప్రసాద్ హుకుంపేట వైస్ ఎంపీపీ గంజాయి సుశీల భీమవరం సర్పంచ్ సన్నిబాబు విద్యార్థి విభాగం స్టేట్ సెక్రటరీ నాగభూషణం, జిల్లా జనరల్ సెక్రటరీ గండేరు చిన్నసత్యం అరకు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు రేగం శివరామకృష్ణ అరకు నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు సమిడ వెంకట పూర్ణిమ హుకుంపేట మండల బూత్ లెవెల్ అధ్యక్షులు రేగం రమేష్ హుకుంపేట మండల ఉపాధ్యక్షులు చప్పొలి మహేష్ బాకూరు భీమవరం గ్రామపంచాయతీ అధ్యక్షులు సూర్యం, అప్పన్న మెరకచింత అధ్యక్షులు వెంకట్ హుకుంపేట, శోభకోట, మట్టుజోరు గ్రామ పంచాయతీ అధ్యక్షులు వెంకట్ నాగేష్ గణేష్ రాప మాజీ సర్పంచ్ లక్ష్మయ్య సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో 'షహీద్ బాజీ రౌత్ వారసత్వం'పై జాతీయ సదస్సు




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయనగరం, అక్టోబర్ 1:** కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్‌లోని సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో 'షహీద్ బాజీ రౌత్ వారసత్వం' అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సును గురువారం విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ, షహీద్ బాజీ రౌత్ జీవిత చరిత్ర, ఆయన చేసిన త్యాగాలను వివరించారు. చరిత్ర, సంస్కృతి, స్వాతంత్ర్యోద్యమంలో గిరిజనుల పాత్రపై మరింత విస్తృతంగా పరిశోధనలు, చర్చలు జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, హైదరాబాద్‌కు చెందిన ప్రొ. బిభూతి ప్రసాద్ నాయక్ బాజీ రౌత్ జీవిత విశేషాలను వివరిస్తూ స్వాతంత్ర్యోద్యమంలో యువతతో పాటు సామాన్య ప్రజలు పోషించిన కీలక పాత్రను వివరించారు. ఇన్‌చార్జి ఉపకులపతి ప్రొ. తంత్రవాహి శ్రీనివాసన్ ముగింపు ప్రసంగంలో మాట్లాడుతూ, బాజీ రౌత్ వంటి యువ స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యం, దేశభక్తి, త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సదస్సు నోడల్ అధికారి, సామాజిక శాస్త్రాల విభాగం అధిపతి డా. ప్రామా ఛటర్జీ సదస్సు ఉద్దేశ్యం, ప్రాముఖ్యతను వివరించగా, ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ గ్రంథాలయాధికారి ప్రొ. శంకర్ రెడ్డి కొల్లే, పరీక్షల నియంత్రణాధికారి డా. సురేష్ బాబు, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. అనిరుద్ధ కుమార్, డా. దివ్య కె., డా. వెంకటేశ్వర్లు, డా. నాగేష్ మలియప్ప, డా. మండల గంగునాయుడు, డా. మన్నాల ప్రసాద్, పరిపాలనా అధికారి డా. ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, అతిథి అధ్యాపకులు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ సదస్సుకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

# గాజువాకలో 'పేదల సేవలో 2.0' కార్యక్రమం

**ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల చర్యలు**

**ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**



**విశాఖ, పెన్ పవర్, అక్టోబర్ 01 :** గాజువాక నియోజకవర్గంలో 'పేదల సేవలో 2.0' కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ గురు వారం ప్రారంభించారు. గాజువాక వార్డు నంబర్ 73 పరిధిలోని సింహగిరి కాలనీలో తలుపుల మ్మ ఆలయం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల నుంచి సమస్యలు, వినతులను స్వీకరిం చి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధి కారులు చర్యలు చేపట్టేలా కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. కార్యక్రమానికి స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ప్రత్యేక అధికారి దయానిధి, సీపీఓ శ్రీనివాసరా వు, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, జోనల్ కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికా రులు, మార్గదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల బట్వాడా చెల్లించుటలో అధికారుల నిర్లక్ష్యం




- ఆగస్టు 29 అరకులో ముఖ్యమంత్రి ప్రోగ్రాంకు జనాలు తరలించేందుకు జీపులు ఆటోలకు రావాల్సిన బకాయి చెల్లింపులో కాలయాపన.
- వెలుగు ఎపిఎం చెప్పటంతోనే వాహనాలు ఏర్పాటు చేశాం.
- నెల రోజుల గడుస్తున్న నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదు.
- మండల మోటార్ యూనియన్ అధ్యక్షుడు కిల్లో బలరాం, అర్జున్ స్వామి భాస్కర్ ముకుందు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 01.** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 29న అరకులోయ పర్యటనకు జనాలు తరలించేందుకు ఏర్పాటు చేసిన ప్రైవేట్ వాహనాలకు డబ్బులు చెల్లించటం లేదని వాహన యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం మండల మోటార్ యూనియన్ అధ్యక్షుడు కిల్లో బలరం, వాహన యజమానులు స్వామి, అర్జున్, భాస్కర్, ముకుందలు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోగ్రాంకు అరకులో జనాలు తరలించేందుకు నాలుగు జీపులు, నాలుగు ఆటోలు వెలుగు ఏపీఎం సీహెచ్ కళావతి ఏర్పాటు చేశారని, జీపుకు 4500 చొప్పున ఆటోకు3000 వేల రూపాయలు చొప్పున అందిస్తామని చెప్పడంతో వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. నెల రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు డబ్బులు ఇవ్వలేదని ఏపిఎం కళావతికు డబ్బులు అడిగితే ఇదిగో అదిగో అంటున్నారు తప్ప మా చేతికి డబ్బులు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు తీసుకుని వెళ్లేటప్పుడు ఆయిల్ కు డబ్బులు కూడా ఇవ్వలేదని, మా సొంత డబ్బులతో ఆయిలు వేసుకుని జనాలకు తీసుకొని వెళ్ళి తీసుకొని వచ్చామని వారు అన్నారు. ఏపిఎం కళావతితో కలిసి డబ్బులు అడిగితే బిల్లులు పెట్టమని చెప్పుతూ త్రిపుచున్నారని, డబ్బులు మా చేతికి ఇవ్వటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనలు తిప్పుకుంటూ మా కుటుంబాలు పోషించుకుంటున్నామని మాకు రావాల్సిన డబ్బులు అడిగితే అధికార తిప్పటం సమంజసం కాదని నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని వారున్నారు. నెలరోజులు గడుస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. డబ్బులు చెల్లించని పక్షమున అల్లూరి జిల్లా కలెక్టర్ తో కలిసి మా ఆవేదన తెలియజేస్తామని మోటార్ యూనియన్ నాయకులు, యజమానులు తెలిపారు. ఈ విషయంపై ముంచంగిపుటు వెలుగు ఏపిఎం సిహెచ్ కళావతికి వివరణ కోరగా ప్రైవేట్ జీపులు ఆటోలు ముఖ్యమంత్రి ప్రోగ్రాంకు తీసుకు వెళ్ళడం నిజమే అని డబ్బులు వెలుగు ఏపిడి బిల్లులు పెట్టారని బిల్లులు వస్తే చెల్లిస్తామని వివరణ ఇచ్చారు.

# పల్లె పండుగ 3.0తో గ్రామాల్లో అభివృద్ధికి కొత్త ఊపిరి.....

**గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత..........**

**ఎం.భెన్నవరం, చెర్లపాలెం, జిల్లేడుపూడిలో రూ.89 లక్షలతో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన....**

**తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ....**

**నాతవరం,పెన్ పవర్ (అక్టోబర్ 01):** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ అన్నారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులకు కొత్త ఊపిరి వచ్చిందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. గురువారం నాతవరం మండలంలోని ఎం.భెన్నవరం, చెర్లపాలెం, జిల్లేడుపూడి గ్రామాల్లో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ఘనంగా శంకుస్థాపన చేశారు. మండల ప్రత్యేక అధికారి జి.మంగవేణి, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణతో కలిసి కరక సత్యనారాయణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతమవుతున్నాయని అన్నారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో, శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సారథ్యంలో గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని కరక సత్యనారాయణ తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఎం.భెన్నవరం, చెర్లపాలెం, జిల్లేడుపూడి గ్రామాల్లో సుమారు రూ.89 లక్షల నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్లు పూర్తయితే గ్రామాల్లో ప్రజల రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి, మౌలిక సదుపాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్, ఏపీవో కొండాజి,జెఈ వెంకటేశ్వరమ్మ,పెట్ల జ్యోతి, సత్యనారాయణ,బాబులు,రాజేష్, మాజీ ఎంపీటీసీ నాయుడు,మాజీ సర్పంచ్ లాలం రమణ,కొరుప్రాలు వెంకటేష్,అధికారులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## "మత్తు" పదార్థాలకు "స్వస్తి" చెప్పాలి... ఆరోగ్యమైన "జీవితాన్ని" ఎంచుకోవాలి...!

**విద్యార్థులకు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ హితబోధ...**



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 1** : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని ఎంచుకోవాలని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ విద్యార్థులకు హితబోధ చేశారు. గురువారం మండలంలోని గిరిజన సంక్షేమ బాలుర వన్ లో "ఆపరేషన్ త్రిశూల్" కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించి విద్యార్థులకు మహిళల పై నేరాలు, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ... మహిళలపై జరిగే అగైత్యాలు పై విద్యార్థులకు వాటిపై పడే శిక్షపై అవగాహన కల్పించారు, రోడ్డు భద్రతపై ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీల్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదకరమని, విద్యార్థులకు తెలిపారు. అలాగే యువత మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని దానివల్ల ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని ఆయన తెలిపారు, ముఖ్యంగా గంజాయి పండించటం, రవాణా చేయటం, తాగటం, చట్టరీత్యా నేరమని అలా చేసిన వారు ఎవరైనా శిక్ష అర్హులని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన "జనసేన" నాయకులు

**స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని విన్నపం**



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 1:** రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించినట్లయితే ప్రజా సంక్షేమ పథకాలు మరిన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. గురువారం మండలంలో గదబ పాలెం, జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షుడు చిన్ని ఎర్రి నాయుడు, రామనాపల్లి లో అరకు పార్లమెంటరీ సమాచారం సేకరణ సభ్యుడు సిహెచ్ సిద్దు (సత్తిబాబు) ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అరకు పాడేరు ఇన్చార్జ్ రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఆదేశాలతో మండల పార్టీ సూచన మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ కార్యకర్తలు బ్రహ్మాజీ, ఎస్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు

# 50 ఏళ్ల బడి.. కనీస వసతులేవీ?

- నీటి చుక్క లేదు.. అరకొరగా ఉపాధ్యాయులు
- వసతుల లేమితో పక్క ఊళ్లకు విద్యార్థుల పరుగులు
- చింతలూరు ప్రాథమిక పాఠశాల దీనావస్థ
- సమస్యలు పరిష్కరించాలని జనసేన నేత కూడ రామకృష్ణ డిమాండ్.



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్1.**ఏళ్ల తరబడి ఆ బడికి సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. యాభై వసంతాల సుదీర్ఘ చరిత్ర ఉన్నా.. కనీస వసతులు కరువయ్యాయి. దాహమేస్తే గుక్కెడు నీళ్లు తాగే నాథుడు లేడు. మరుగుదొడ్లు ఉన్నా నీటి చుక్క లేదు. ఉపాధ్యాయుల కొరత, శిథిలావస్థలో ఉన్న భవనాలతో గిరిజన చిన్నారులు బిక్కుబిక్కుమంటూ చదువుకోవాల్సిన దుస్థితి. ఇదీ పెదబరడ పంచాయతీ పరిధిలోని చింతలూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుస్థితి. గురువారం జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు కూడ రామకృష్ణ స్థానిక నాయకులతో కలిసి ఈ పాఠశాలను సందర్శించారు. అక్కడి సమస్యలను స్వయంగా పరిశీలించి ఆవేదన వ్యక్తం చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలు ఆయన మాట్లాడుతూ.. చింతలూరు పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు 71 మంది చిన్నారులు చదువుకుంటున్నారన్నారు. బడిలో బోరు గానీ, కుళాయి కనెక్షన్ గానీ లేకపోవడంతో విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ మరుగుదొడ్లు ఉన్నా నీటి సదుపాయం లేకపోవడంతో అవి పూర్తిగా నిరుపయోగంగా మారాయని, దీనికి తోడు ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తోందని, శిథిలావస్థకు చేరిన పాత భవనాల్లోనే ఏ క్షణాన పైకప్పు కూలుతుందోనని భయపడుతూ విద్యనభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. చింతలూరు పీవీటీజీ గిరిజన గ్రామమైనప్పటికీ.. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో కొనసాగుతున్న ఈ పాఠశాలలో సరైన వసతులు లేకపోవడంతో, ఇదే గ్రామానికి చెందిన మరో 70 నుంచి 80 మంది విద్యార్థులు సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణాపురం, లోతుగడ్డ జంక్షన్ పాఠశాలలకు నడిచి వెళ్లాల్సిన దుస్థితి దాపురించిందని, సొంత ఊరిలో బడి ఉన్నా, సదుపాయాలు లేక పసికందులు కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తోందని వాపోయారు. చింతలూరు బడికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. తక్షణమే పాత భవనాలను తొలగించి, నూతన భవనాలు నిర్మించాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లకు నీటి కనెక్షన్ ఏర్పాటు చేసి, సరిపడా ఉపాధ్యాయులను నియమిస్తే.. పక్క ఊళ్లకు వెళ్తున్న పిల్లలతో పాటు, చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా విద్యార్థులు ఇక్కడికే వచ్చే అవకాశం ఉందన్నారు. ఇది కేవలం 71 మంది విద్యార్థుల సమస్య కాదని, ఈ ప్రాంత భవిష్యత్తుకు సంబంధించిన విషయమని ఆయన గుర్తుచేశారు. గిరిజన ప్రాంత చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని, మైదాన ప్రాంత విద్యార్థులతో సమానంగా విద్యా వాతావరణం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నష్టాల్లో గిరిజన సహకార సంస్థ.

- సమగ్ర ఆడిట్ చేయండి.
- తాజా మాజీ జెడ్పీటీసి సభ్యుడు
- పోతురాజు బాలయ్య డిమాండ్.



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 1.**ఒకప్పుడు గిరిజనుల సంక్షేమానికి అండగా నిలిచి, ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది గిరిజన, గిరిజనేతరులకు ఉపాధి కల్పించిన గిరిజన సహకార సంస్థ (జీసీసీ) నేడు నష్టాల్లో కూరుకుపోయి నిర్వీర్యమయ్యే పరిస్థితికి చేరుకుందని తాజామాజీ జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు.
స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులు, పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, దళారుల దోపిడీ నుంచి రక్షించాలనే ఉద్దేశంతో జీసీసీని ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాలక్రమేణా రాజకీయ జోక్యం, ఇతర శాఖల ఉద్యోగుల ప్రాబల్యం పెరగడంతో సంస్థ స్వయం ప్రతిపత్తి దెబ్బతింటోందని ఆరోపించారు.చింతపల్లి డివిజన్‌లోనే కోట్లాది రూపాయల అవినీతి జరిగిందన్న ఆరోపణలు ఉన్నప్పటికీ బాధ్యులపై తగిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలో ఎంఎల్ ఎస్ పాయింట్లు, గోదాం ఇన్‌చార్జిలు, చింతపల్లి గ్యాస్ గోదాం, పెట్రోల్ బంకుల నిర్వహణలో పనిచేసిన కొందరు ఉద్యోగులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.గ్యాస్ గోదాం వ్యవహారంలో కూడా పలు అనుమానాలు ఉన్నాయని బాలయ్య పేర్కొన్నారు. దీపం పథకం కింద వచ్చిన సిలిండర్లు, ఐదు కిలోల సిలిండర్లకు సంబంధించిన లెక్కలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. సంస్థకు నష్టం కలిగించినట్లు తేలితే బాధ్యుల నుంచి సొమ్మును రికవరీ చేయాలని సూచించారు.చింతపల్లి గ్యాస్ గోదాం ఇన్‌చార్జి మార్పు విషయంలోనూ పారదర్శకత పాటించాలని కోరారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు తిరిగి కీలక బాధ్యతలు అప్పగించడం వెనుక కారణాలను సంస్థ ఉన్నతాధికారులు వెల్లడించాలని అన్నారు.జీసీసీని గాడిలో పెట్టేందుకు ప్రత్యేక ఆడిట్ నిర్వహించి, గతంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు, స్టాక్, గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్ బంకులు, గోదాముల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టాలని పోతురాజు బాలయ్య డిమాండ్ చేశారు. సంస్థ నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే చట్టపరమైన మార్గాల్లో సొమ్మును రికవరీ చేయాలని కోరారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులను బాధ్యతల నుంచి తప్పించి, సంస్థలో పారదర్శక పాలనకు చర్యలు తీసుకోవాలని, గిరిజనుల ప్రయోజనాల కోసం ఏర్పాటైన జీసీసీకి పూర్వ వైభవం తీసుకురావాలని జీసీసీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# జాతీయ స్థాయికి చింతపల్లి 'చిత్ర'కారిణి!

- రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో సత్తా చాటిన అంజూరి గాయత్రి
- తండ్రి స్ఫూర్తితోనే ఈ స్థాయికి.. వైద్య విద్య చదువుతూనే కళలో రాణింపు
- అభినందించిన సెట్రాజ్ నిర్వాహకులు



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 1.**కాకినాడలో సెట్రాజ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో చింతపల్లి ప్రాంతానికి చెందిన అంజూరి గాయత్రి తన కుంచెతో అద్భుతాలు సృష్టించారు. 'సృజన వికాసం' అనే థీమ్‌తో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన గాయత్రి.. త్వరలో విజయవాడలో జరగనున్న జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు వెల్లడించారు. గాయత్రి ప్రస్తుతం రాజానగరంలోని ప్రముఖ జీఎస్ఎల్ వైద్య కళాశాలలో నర్సింగ్ విద్యనభ్యసిస్తున్నారు. వైద్య విద్యార్థిని అయినప్పటికీ చిత్రకళపై ఆమెకున్న మక్కువ అంతా ఇంతా కాదు. ఆమె తండ్రి అంజూరి కొండబాబు ప్రముఖ చిత్రలేఖన కళాకారుడు కావడం విశేషం. చిన్నతనం నుంచే తండ్రి గీసే చిత్రాలను పరిశీలిస్తూ పెరిగిన ఆమె.. ఆయన స్ఫూర్తితోనే చిత్రలేఖనం పట్ల ఆసక్తి పెంచుకున్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ నేడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన గాయత్రిని సెట్రాజ్ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. ఆమెకు జ్ఞాపిక (మెమెంటో)తో పాటు ధ్రువపత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ.. "యువతలోని ఆలోచనలకు, సృజనాత్మకతను వెలికితీయడానికి యువజనోత్సవాలు ఒక చక్కటి వేదికగా నిలుస్తున్నాయి. సెట్రాజ్ ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా నిర్వహిస్తున్న యువజనోత్సవాల్లో చిత్రలేఖనం పోటీల్లో నేను క్రమం తప్పకుండా పాల్గొంటున్నాను. ఇప్పుడు జాతీయ స్థాయికి ఎంపిక కావడం నాకెంతో సంతోషంగా ఉంది" అని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి జాతీయ స్థాయికి ఎంపికవడం పట్ల తోటి వైద్య విద్యార్థులు, అధ్యాపకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

## త్రిశూల్‌లో సీఐ సుధాకర్.. యువతకు సైబర్ మోసాలపై అవగాహన




**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 1:**మహిళల భద్రత, రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలనతో పాటు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గూడెంకొత్తవీధి పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ త్రిశూల్' కార్యక్రమంలో సీఐ సుధాకర్ పాల్గొన్నారు.గూడెంకొత్తవీధిలోని వాలీబాల్ మైదానాన్ని సందర్శించిన సీఐ సుధాకర్.. అక్కడ యువతతో మమేకమై పలు అంశాలపై అవగాహన కల్పించారు. తంగులగొండి, తీములబంధ, ఎర్రగడ్డ, పెంటపాడు, కుంకుమపూడి, గొడిచింత గ్రామాలకు చెందిన యువతతో సైబర్ మోసాలపై చర్చించారు.అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, నకిలీ ఉద్యోగాలు, బహుమతులు, బ్యాంకింగ్ పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ, పిన్ వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు.యువత సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని తమ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని సీఐ సుధాకర్ సూచించారు. 'ఆపరేషన్ త్రిశూల్' ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై భద్రతా అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## వెర్నీ దుర్గా రామాలయంలో నారాయణ సేవలో: వనము వరలక్ష్మి,దేవుడు దంపతులు



**విశాఖ తూర్పు, పెన్ పవర్, అక్టోబరు 1:** ఆరిలోవ 13వ వార్డు సెక్టార్-4 లోని శ్రీశ్రీశ్రీ విఘ్నేశ్వర సీతారామ లక్ష్మణాంజనేయ సాయి సహిత దేవాలయం వద్ద శ్రీ వెర్నిదుర్గా సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి గురువారం నారాయణ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు.నారాయణ సేవా కార్యక్రమం దాతల నిర్వహిస్తున్నారు. గురువారం నిర్వహించిన నారాయణ సేవా కార్యక్రమానికి 13 వ వార్డు వైసీపీ సీనియర్ నాయకురాలు,మాజీ అటవీ శాఖ డైరెక్టర్ వనుము వరలక్ష్మి, దేముడు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఓశెట్టి గురుమూర్తి అనురాధాదేవి,వనుము రాజేశ్వరి, మంగలారి శ్రీనివాసరావు,రాము,మద్ర శ్రీను, మహేష్, కకనకరాజు,కనకరాజు, కరాజేష్,అప్పలరాజు,పైడిరాజు, ఆదిత్య,జ్యోతి,సుజాత,మాధురితదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు...!

రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ "ఎం వి వి ప్రసాద్"



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 1:**కూటమి ప్రభుత్వం పేదలు, వృద్ధులు వితంతువులు, దివ్యాంగులు ఇతర అర్హులైన లబ్ధిదారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం వి వి ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలో డౌనూరు, మూలపేట, పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేదల జీవితాల్లో భరోసా, ఆర్థిక స్థిరత్వం కలిగించే దిశగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందని పునరుద్ఘాటించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత అని శెట్టి చిరంజీవి, టిడిపి కార్యకర్తలు కిముడు శ్రీరాములు, చలపతి, వరహాలు, దేవి, కొండ నాగేశ్వరరావు టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రీన్ బెల్ట్ పరిధిని స్పష్టంగా పేర్కొన్న తర్వాత పనులు మొదలు పెట్టాలి.

ఏపీఐఐసీ అధికారులను అడ్డుకున్న పరవాడ రైతులు.



**పరవాడ: పెన్ పవర్: అక్టోబర్ 1:** గ్రామ రెవెన్యూ పరిధిలో ఏపీఐఐసీ భూముల్లో పనులు ప్రారంభించేందుకు వచ్చిన అధికారులను పరవాడ రైతులు గురువారం అడ్డుకున్నారు. గ్రీన్ బెల్ట్ పరిధిలో పనులు ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నించగా రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రీన్ బెల్ట్ పరిధి ఎంత వరకు ఉందో స్పష్టత లేకుండా పనులు ఎలా ప్రారంభిస్తారని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏపీఐఐసీ అధికారులు గతంలోనే గ్రీన్ బెల్ట్‌కు సంబంధించి తమకు వివరాలు చెప్పామని పేర్కొన్నారు. దీని పై రైతులు స్పందిస్తూ గతంలో చెప్పామని నోటి మాటగా చెబితే సరిపోదని.,గ్రీన్ బెల్ట్ పరిధి ఎక్కడి వరకు ఉందో అధికారికంగా చూపించాలని కోరారు. దానికి సంబంధించిన ఆథరైజ్డ్ కాపీని ఇవ్వాలని రైతులు స్పష్టం చేశారు. ఈ విషయం పై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి చుక్క రాము నాయుడు, రైతులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఏపీఐఐసీ అధికారులతో మాట్లాడారు. గ్రీన్ బెల్ట్ హద్దులు, పరిధికి సంబంధించిన అధికారిక పత్రాలను రైతులకు అందించిన తర్వాతే పనులు చేపట్టాలని వారు కోరారు. గ్రీన్ బెల్ట్ ఎంత మేరకు ఉందో స్పష్టంగా తెలియజేసే అధికారిక మ్యాప్ లేదా ఆథరైజ్డ్ పత్రం కాపీని రైతులకు అందించాలని వారు కోరారు. కేవలం మౌఖికంగా వివరాలు చెప్పకుండా, అధికారిక రికార్డుల ఆధారంగా గ్రీన్ బెల్ట్ హద్దులను చూపించాలని తెలిపారు. ఈ విషయం పై ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌ను శనివారం కలిసి పూర్తి వివరాలు మాట్లాడుతామని పైల శ్రీనివాసరావు, సిరిపురపు అప్పలనాయుడుల కు తెలిపారు. గ్రీన్ బెల్ట్ పరిధిపై పూర్తి స్పష్టత తీసుకున్న అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.గ్రీన్ బెల్ట్ పరిధిపై అధికారిక పత్రాలు, హద్దులపై స్పష్టత వచ్చే వరకు పనులు కొనసాగించేందుకు అనుమతించబోమని రైతులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ శ్రీకాంత్, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, పైల బుజ్జి, పైల కృష్ణ, పైల అప్పారావు, బండారు చిన్న నాయుడు, పైల చిన్న, రైతులు పాల్గొన్నారు.

## చిన్న వ్యాపారస్తులకు అదనపు భారం తగ్గించాలి

- యూపీఐ పరిమితిని 50 వేల వరకు చార్జి లేకుండా ప్రతిపాదన చేయాలి.
- నిరసనతో ఓ రోజు దుకాణం మూసివేత - విశ్వ విజేత జనరల్ స్టోర్ ముంచంగిపుట్టు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 01.**చిన్న వ్యాపారస్తులు నష్టపోకుండా అదనపు భారం తగ్గించాలని, యూపీఐ పరిమితిని 50 వేల వరకు చార్జీ లేకుండా ప్రతిపాదన చేయాలని ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ ముంచంగిపుట్టు విశ్వవిజేత జనరల్ స్టోర్ యజమాని ఓ రోజు దుకాణాన్ని మూసి వేస్తున్నట్లు ప్రకటించారు. మండల కేంద్రంలో దుకాణ వ్యాపారి అతిథి తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న వ్యాపారస్తుల సమస్యలపై దృష్టిని ఆకర్షించేందుకు అక్టోబర్ 02న గాంధీ జయంతి సందర్భంగా విశ్వవిజేత జనరల్ స్టోర్ దుకాణాన్ని స్వచ్ఛందంగా ఒకరోజు మూసివేసి నిరసన తెలియజేస్తామన్నారు. కేస్ డిపాజిట్ చేస్తే కేస్ హ్యాండ్లింగ్ చార్జెస్ బ్యాంక్ తీసుకుంటున్నాయని, డిజిటల్ పేమెంట్ తీసుకుంటే ఎం డి ఆర్ చార్జెస్ పడుతున్నాయి అన్నారు. కొత్తగా ఎన్పీసీఐ ప్రతిపాదించిన మార్కెట్ యూపీఐ లావాదేవిలో రెండు వేల రూపాయలు కంటే ఎక్కువ మొత్తాన్నికి 0.4 శాతం గరిష్ట పరిమితి వర్తించే ప్రతిపాదనపై నిరసనలు తెలిపారు. డిజిటల్ ఇండియాను బలోపేతం చేసి డిజిటల్ మార్కెట్ కూడా రక్షించండనీ పేర్కొన్నారు. చిన్న వ్యాపారులు నష్టపోకుండా అదనపు భారాన్ని తగ్గించాలనీ, యూపీఐ పరిమితిని 50 వేల వరకు చార్జీ లేకుండా ప్రతిపాదన తీసుకురావాలని కోరారు.

# మాజీ ఎంపీపీ దంపతులకు జీకేవీధి పాత్రికేయుల ఘన సన్మానం




**ఐదేళ్ల పదవీకాలంలో ప్రజాసేవ, మండల అభివృద్ధికి విశేష కృషి**

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్:** గూడెంకొత్తవీధి మండల మాజీ ఎంపీపీ బోయిన కుమారి, వెంకట్ దంపతులను మండల పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. ఐదేళ్లపాటు ఎంపీపీగా బాధ్యతలు నిర్వహిస్తూ మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి బోయిన కుమారి చేసిన కృషిని పాత్రికేయులు కొనియాడారు. పదవీకాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ బాధ్యతాయుతంగా పనిచేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోయిన కుమారి, వెంకట్ దంపతులకు దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. సన్మానం సందర్భంగా మాజీ ఎంపీపీ బోయిన కుమారి భావోద్వేగానికి గురయ్యారు. ఎంపీపీ పదవీకాలం పూర్తయినప్పటికీ ప్రజాసేవకు మాత్రం విరామం ఉండదని స్పష్టం చేశారు. తన పదవీకాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, మండల అభివృద్ధికి కృషి చేసే సమయంలో పాత్రికేయులు అందించిన సహకారం, ప్రోత్సాహం ఎంతో విలువైనవని అన్నారు. ఐదేళ్లపాటు తన వెంట నిలిచి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన పాత్రికేయులను ఎప్పటికీ మరచిపోలేనని తెలిపారు. తనతో కలిసి పనిచేసిన తోటి ఎంపీపీలు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు అందించిన సహకారాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు. వారి సహకారం, ప్రోత్సాహంతోనే ఐదేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేయగలిగానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఎంపీపీగా బాధ్యతలు అప్పగించిన మండల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని బోయిన కుమారి తెలిపారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## పేదల సంక్షేమమే ధ్యేయంగా గ్రామీణ వైద్యుల పార్టీ పోటీ




**విశాఖ తూర్పు,పెన్ పవర్, అక్టోబరు 1:** పేదల సంక్షేమమే ధ్యేయంగా గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ - రామన్న ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండిశెట్టి సురేష్ బాబు తెలిపారు.
విజయవాడ గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ లో ఏపీ స్టేట్ ఎలక్షన్ కమిషన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ డి. సురేష్ కుమార్ హాజరుకానున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఉచిత వైద్యం, ఉచిత విద్య, యువతకు ఉపాధి కల్పించడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర దక్కేలా చూడటంతో పాటు, అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందాలన్నారు. గ్రామీణ వైద్యులు, మీడియా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని, వారి సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తుందని కొండిశెట్టి సురేష్ బాబు మరియు జాతీయ గ్రామీణ ఉత్తరాంధ్ర వైద్యుల సంఘ అధ్యక్షుడు ఆర్.ఎస్. నాయుడు తెలిపారు.

## రాజేంద్రనగర్ లో 'ఏక్ దిన్, ఏక్ ఘంటా,ఏక్ సాత్'



**విశాఖ తూర్పు,పెన్ పవర్, అక్టోబరు 1:** జీవీఎంసీ తూర్పు జోన్ 12వ వార్డు రాజేంద్రనగర్ లో బుధవారం 'ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్' కార్యక్రమం నిర్వహించారు. శానిటరీ ఇన్ స్పెక్టర్ అబ్దుల్ మీరా ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమం చేపట్టి,చెత్తను 4 రకాలుగా విభజించడంపై ప్రజలకు అవగాహన కల్పించారు.
ఉత్తమ కార్మికులుగా జూలై - బి.తవుడు,ఆగస్టు పి.అరుణ, సెప్టెంబర్ - లక్ష్మీకాంతం లను సత్కరించారు.కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, ఇన్ చార్జ్ సత్యం, మలేరియా విభాగం సూపర్వైజర్ జగదీశ్వరి.టీడీపీ నాయకులు ఒమ్మి పోలారావు, పుష్ప,రామకృష్ణ, గణపతి , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.వి. నగర్ జీటీడబ్ల్యూఎస్‌లో ప్రమాదకర చెట్ల తొలగింపు




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్,అక్టోబర్ 1:** ఆర్.వి. నగర్‌లోని జీటీడబ్ల్యూఎస్ పాఠశాల, బాలికల హాస్టల్ పరిసరాల్లో విద్యార్థులు, సిబ్బందికి ప్రమాదకరంగా మారిన చెట్లను అటవీ శాఖ అధికారులు సురక్షితంగా తొలగించారు. పాఠశాల, హాస్టల్ పరిసరాల్లో ఉన్న కొన్ని చెట్లు ప్రమాదకరంగా ఉండటంతో ఎప్పుడు పడిపోతాయోనన్న ఆందోళన నెలకొంది. దీంతో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి. నగర్ అటవీ రేంజ్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. వినతిపై స్పందించిన ఆర్.వి. నగర్ అటవీ రేంజ్ అధికారి మణికృష్ణ వెంటనే చర్యలు చేపట్టారు. ఆయన పర్యవేక్షణలో అటవీ శాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయంతో ప్రమాదకరంగా ఉన్న చెట్లను సురక్షితంగా తొలగించారు. చెట్ల తొలగింపు పూర్తవడంతో విద్యార్థులు, హాస్టల్ సిబ్బందికి ఉన్న ప్రమాదం తొలగిపోయింది. సమస్యపై స్పందించి వెంటనే చర్యలు చేపట్టిన రేంజ్ అధికారి మణికృష్ణకు, అటవీ శాఖ, విద్యుత్ శాఖ సిబ్బందికి పాఠశాల ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## జీకేవీధి బాలికల పాఠశాలలో తహశీల్దార్ తనిఖీ.. సమస్యలపై ఆరా



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 1:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు ప్రతి నెలా 1, 15వ తేదీల్లో ఒక ఉన్నత పాఠశాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించి నివేదిక సమర్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం గూడెంకొత్తవీధి మండల తహశీల్దార్ హెచ్. అన్నాజీ రావు స్థానిక జీటీడబ్ల్యూఏ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల విద్యా పరిస్థితులు, మౌలిక వసతులు, పాఠశాల పరిసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. పాఠశాలలో అవసరమైన వసతులు, సమస్యలపై ప్రధానోపాధ్యాయుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో గుర్తించిన అంశాలు, అవసరమైన సూచనలు, పాఠశాల పరిస్థితులకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు తహశీల్దార్ తెలిపారు. ప్రతి నెలా రెండు రోజులు ఉన్నత పాఠశాలలను మండల స్థాయి అధికారులు తనిఖీ చేసి, పరిస్థితులపై నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేశ్వరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



**గర్భిణులు, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: బీజేపీ నేతలు.**

**మామిడిపల్లిలో ఘనంగా 'అంగన్‌వాడీ ఉత్సవాలు.'**

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 1.** ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నేతలు కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ, ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా.. గురువారం చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో 'అంగన్‌వాడీ ఉత్సవాలు' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు, సేవా అభియాన్ ఇన్‌ఛార్జి కదుళ్ల శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా వారు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, తదితర సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. ?అనంతరం కేంద్రం ద్వారా అందిస్తున్న జీవామృతం, పల్లి పట్టీలు(చెక్కీలు), రాగి పిండి, ఖర్జూరం, కందిపప్పు, బియ్యం, పాలు, బెల్లం తదితర పౌష్టికాహార పదార్థాలు తమకు సకాలంలో అందుతున్నాయని లబ్ధిదారులు ఈ సందర్భంగా నాయకులకు తెలిపారు. ఈ పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతోందని గర్భిణులు, బాలింతలు హర్షం వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గర్భిణులు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు తమ చిన్నారులను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని, అక్కడ లభిస్తున్న పోషకాహారం, ఇతర ఆరోగ్య సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ?ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వంతల మహేష్, మండల కార్యదర్శి పాడి కిషోర్, మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు వంటరి చిన్నారావు, నాయకులు కీముడు లక్ష్మణరావు, అంగన్‌వాడీ టీచర్లు పొట్టుకూరి రవణమ్మ, ఉల్లి సత్యవతి, పాంగి పెంటమ్మ, ఎస్.రాధమ్మ, కే.సీతమ్మ, ఎం.శ్రీదేవి, ఎల్.భువనేశ్వరి, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా జనసేన కసరత్తు

**కూటమి విజయానికి సమన్వయంతో పనిచేయాలి: నాయకుల పిలుపు**



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 1:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ శ్రేణులు ఎన్నికలకు సమాయత్తం కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ పిలుపునిచ్చారు. గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో వారి ఆధ్వర్యంలో జనసేన నాయకులు, జనసైనికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, అన్ని పంచాయతీల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడంపై నాయకులు చర్చించారు. కూటమి భాగస్వామ్య పార్టీలతో సమన్వయం పాటిస్తూ ఐకమత్యంతో పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై జనసేన పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ లక్ష్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను చురుగ్గా నిర్వహిస్తూ ప్రజలతో అనుబంధాన్ని మరింత పెంచుకోవాలని తెలిపారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, క్రమశిక్షణ, పరస్పర సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో పొత్తూరు విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి కొయ్యం ఇమ్మానుయేల్ సిద్దు, సోషల్ మీడియా ఐటీ ఇన్‌చార్జ్ గడుతూరి పరమేశ్వరరావు, జీకేవీధి పంచాయతీ అధ్యక్షుడు గబులంగి గణేష్, రింతాడ పంచాయతీ ప్రధాన కార్యదర్శి పాంగి శ్రీను, చిక్కుడు అశోక్, వనపల ఈశ్వర్, పాంగి నర్సింగరావు, గుంట కోటి, గెమ్మిలి పాల్స్, సిదరి రమణమూర్తి, కుందరి నాగరాజు, సత్తిబాబు, కొర్ర జగన్, మర్రి సూర్యనారాయణ, వంతల సింగరాజు, కొర్ర చిన్నరావు, సతీష్, వంశీకృష్ణ తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి మూడు బోనస్ విధానం రద్దు చేసి మండల స్థాయిలో ఐటీ సౌకర్యం కల్పించాలి.

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 1.** అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు తమ కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం సమర్పించారు. గత 19 సంవత్సరాలుగా తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.8,745లతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఉపాధి హామీ పనుల అమలు, రికార్డుల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. అక్రమ తొలగింపులు నిలిపివేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, తొలగింపుకు గురైన వారికి తిరిగి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తీర్చవలసిన కార్మికుల సాధారణ కోరికలు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలిదప్రతి నెలా క్రమం తప్పకుండా జీతం చెల్లించాలి సంవత్సరాలు పూర్తి చేసిన వారందరికీ ఎఫ్.టి.ఇ. వర్తింపజేయాలి రూ.7500 బోనస్ విధానం రద్దు చేసి మండల స్థాయిలో ఐటీ సౌకర్యం కల్పించాలి విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి అర్హులకు పదోన్నతులు కల్పించాలి ళి ఎన్ ఎం ఎం ఠి భువన్ యాప్‌ల వినియోగంలో ఇబ్బందులు తొలగించి కొత్త మొబైల్స్ సౌకర్యం కల్పించాలని కార్మికులు డిమాండ్ చేశారు




# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...!!



కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్

**ఆనందపురం.పెన్ పవర్,అక్టోబర్ 1:** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వేములవలస మాజీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. గురువారం వేములవలస గ్రామపంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.
ఈ సందర్భంగా నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తూ అండగా నిలుస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే కుటుంబాలకు పింఛను సొమ్ము ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు సంక్షేమ పథకాలు ఎంతో భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులు వాటిని సద్వినియోగం చేసుకునేలా సహకరిస్తామని తెలిపారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛను సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, పింఛను లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 10 భూ వివాదాలపై విచారణ.. ఆరు కేసులకు పరిష్కారం

✷ మిగిలిన నాలుగు కేసులు తదుపరి విచారణకు వాయిదా




**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 1:** గూడెంకొత్తవీధి మండలంలో తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు ఆధ్వర్యంలో మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 10 భూ వివాదాలపై అధికారులు విచారణ చేపట్టారు. సంబంధిత పక్షాల వాదనలు, అందుబాటులో ఉన్న రికార్డులు, వివరాలను పరిశీలించిన అనంతరం ఆరు భూ వివాదాలను పరిష్కరించారు. మరో రెండు కేసులకు సంబంధించి ప్రతివాదులు విచారణకు హాజరు కాకపోవడంతో తదుపరి విచారణకు వాయిదా వేశారు. మిగిలిన రెండు కేసుల్లో భూమిని క్షేత్రస్థాయిలో సర్వే చేసి పూర్తి వివరాలు సేకరించాల్సి ఉండటంతో వచ్చే వారానికి వాయిదా వేశారు. భూ సమస్యలు, వివాదాలకు సంబంధించి ప్రజలు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం సమస్యలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీహెచ్‌వీ రమణబాబు, ఎస్ఐ కే. సురేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రక్తదానంపై విద్యార్థులకు అవగాహన

**31 సార్లు రక్తదానం చేసిన వికాస్‌కు ఘన సన్మానం**




**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు, పెన్ పవర్:** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్లు, ఐక్యూఏసీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ పాత్రుడు మాట్లాడుతూ ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయాల్లోనే కాకుండా తలసేమియా, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం అత్యవసరమవుతుందని తెలిపారు. యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎర్రయ్య మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదాతలను ప్రోత్సహించడంతో పాటు రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా అక్టోబర్ 1న జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి. గౌరీ శంకరరావు మాట్లాడుతూ మహిళలతో పాటు యువతను రక్తదాన కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి, రక్తదానం ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో రక్తదాన ప్రతిజ్ఞ చేయించారు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు రక్త గ్రూపింగ్, హిమోగ్లోబిన్ (హెచ్‌బీ), రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలవీధికి చెందిన వికాస్ 31 సార్లు రక్తదానం చేసినందుకు కళాశాల తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జీజీహెచ్ జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సందీప్ చక్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పి. జానకీరావు, డాక్టర్ సునీత, డాక్టర్ గౌతమి, డాక్టర్ రామకృష్ణ ప్రసాద్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కె.కె.రాజును పరామర్శించిన వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 01 :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె. రాజు అస్వస్థతకు గురైన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆయనను పరామర్శించారు. కెకె. రాజు ఆరోగ్యం బాగోలేద ని తెలుసుకున్న వాసుపల్లి నేరుగా ఆయన ని వాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. ఇటీవల వరుసగా పార్టీ కార్యక్రమాలు, ఆందోళనలు, నిరసన కార్యక్ర మాల్లో చురుకుగా పాల్గొంటున్న నేపథ్యంలో కెకె. రాజు అస్వస్థతకు గురయ్యారని వాసుపల్లి పే ర్కొన్నారు. త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్య క్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించా రు. విశాఖ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కెకె. రాజు నిరంతరం కృషి చేస్తున్నా రని వాసుపల్లి అన్నారు. పార్టీ క్యాడర్‌ను సమ న్వయం చేస్తూ, ప్రజా సమస్యలపై పార్టీ అధిష్ఠా నం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఆందోళన లు, నిరసన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొం టూ క్యాడర్‌ను ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. కెకె. రాజు త్వరగా సంపూర్ణ ఆరో గ్యంతో కోలుకోవాలని ఈ సందర్భంగా వాసుప ల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రైయ్ డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవి తేజ తదితరులు కెకె. రాజును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## బాధితురాలి వైద్యానికి వాసుపల్లి చొరవ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 01:**క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళకు మెరుగై న వైద్యం అందించేందుకు మాజీ ఎమ్మెల్యే, విశా ఖ దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ చొరవ తీసుకున్నారు. పాత 36వ వార్డు గుడారి గోతుల ప్రాంతానికి చెందిన అరిఫా బేగం కుటుంబ సభ్యులు వైద్య సహాయం కోసం ఆశీల్‌మెట్టలోని వాసుపల్లి గణే ష్ కుమార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ వెంటనే కేజీహెచ్‌కు వెళ్లి సూపరింటెండెంట్, ఆర్ ఎంఓలను కలిసి బాధితురాలికి మెరుగైన వై ద్యం అందించాలని కోరారు. ఆమెకు చికిత్స అందిస్తున్న వైద్యురాలు డాక్టర్ శిల్పారెడ్డితో కూ డా మాట్లాడి, వైద్యానికి సంబంధించి ఏదైనా అవసరం ఉంటే తనకు తెలియజేయాలని కోరారు. బాధితురాలికి, ఆమె కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని వాసుపల్లి గణేష్ కుమార్ హామీ ఇచ్చారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం బాధితురాలికి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో 36వ వార్డు అధ్యక్షుడు మహమ్మద్ షకీల్, 30వ వార్డు అధ్యక్షుడు దశమంతుల మాణిక్యాలరావు, స్టేట్ ఆర్టీఐ నాయకులు దశమంతుల చిన్ని, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రైయ్ డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవి తేజ, మహమ్మద్ లియా కత్, మహమ్మద్ అనీష్, మహమ్మద్ భషీర్, సుబ్బు, అలమండ జగన్, సూరకాల వేణు, సూరిని రాము, షాదబ్, సంతోష్ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రజలు ప్రభుత్వం గా ఉండాలి -ముందస్తు పరీక్షలు తప్పనిసరి : విమ్స్ డైరెక్టర్ డా. మన్మథరావు




**విశాఖ తూర్పు పెన్ పవర్, అక్టోబరు 1:**ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని విమ్స్ డైరెక్టర్ డా. వి. మన్మథరావు సూచించారు. విమ్స్ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ సంయుక్త సహకారంతో 'సేవా హి సంకల్ప్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో అధిక సంఖ్యలో బీపీ,షుగర్,గుండె సంబంధిత పరీక్షలు చేసి వైద్య సలహాలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు డైరెక్టర్ తెలిపారు. వైద్యులు,నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీలేరు ఏపీటీడబ్ల్యుఆర్ బాలుర పాఠశాలలో వెలుగు ఏపీఎం పరిశీలన

**విద్యార్థుల సమస్యలపై ఆరా.. పలు మౌలిక వసతుల కోసం నివేదిక**



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 1:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెలా 1, 15వ తేదీల్లో ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించాలని ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాల్లో భాగంగా గూడెంకొత్తవీధి మండల వెలుగు ఇన్‌చార్జ్ ఏపీఎం సత్యబాబు గురువారం సీలేరు ఏపీటీడబ్ల్యుఆర్ బాలుర పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులపై వివరాలు సేకరించారు. పరిశీలనలో గుర్తించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా నివేదిక సమర్పించనున్నట్లు ఏపీఎం సత్యబాబు తెలిపారు. విద్యార్థుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని, డైనింగ్ హాల్‌ను విస్తరించాలని, సిబ్బందికి క్వార్టర్స్ ఏర్పాటు చేయాలని నివేదికలో సూచించారు. అలాగే పాఠశాలలో ఎల్లప్పుడూ మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరుతూ అధికారులకు నివేదిక పంపించారు. పాఠశాలలోని సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పింఛన్ పంపిణీ లబ్ధిదారుల పండుగా



**పేదల సేవాలో యువ నేత సురేష్ కుమార్**

**పాడేరు పెన్ పవర్:అక్టోబర్ 01:** రాష్ట్ర ప్రభుత్వం (కూటమి ప్రభుత్వం) ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ లో భాగంగా గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యువ నేత తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పాడేరు మండలం గుత్తులపుట్టు పంచాయతీ చీడిమెట్ట గ్రామంలో పింఛను పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ....ప్రతినెల ఒకటోతారీఖున సూర్యోదయం సమయానికే ఇంటివద్దకు సచివాలయ సిబ్బందితో పాటు కూటమి నాయకులు లబ్ధిదారులు ఇంటివద్దకే వచ్చి పింఛను పంపిణి కార్యక్రమం నిర్వహిస్తున్నరన్నారనీ, ఎన్ టి ఆర్ బరోషా పింఛన్ పంపిణీ అనేది పింఛన్ లబ్ధిదారులకు ప్రతి నెల ఒకటవ తేదీన జరిగే ఒక పండుగా లాంటిదని, ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎన్ టి ఆర్ బరోషా పింఛను పథకం అమలు చేయడం అనేది ఒక్క తెదేపా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఎప్పుడా ఒకటవ తేదీ వస్తుందా అని ఎదురు చూస్తున్నా వారికి ఒక భరోసా అని అన్నారు.

ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తిబాబు, ఉరుగొండ ప్రసాద్, సచివాలయ ఉద్యోగి కృష్ణకుమార్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పాండురంగపురంలో దుర్గా నవరాత్రి మహోత్సవ పండుగ పందిరి రాట



**పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకురాలు కొవగావు పావని**

విశాఖ తూర్పు, పెన్ పవర్ అక్టోబరు 1:13వ వార్డు పాండురంగపురంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పందిరి రాట పూజా కార్యక్రమాన్ని గురువారం నిర్వాహకులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకురాలు డా,కొవగాపు పావని. పూజా కార్యక్రమంలో పాల్గొని పాండురంగపురం ప్రజల సమక్షంలో పందిరి రాట పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగపురం మహిళలు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

దుర్గా పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ పాలన.-13వ వార్డులో పెన్షన్ల పంపిణీ



**విశాఖ తూర్పు,పెన్ పవర్, అక్టోబరు 1:**తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలతో 13వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత.వార్డు అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు, ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పెన్షన్లు పేదలకు ఆర్థిక అండగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి పొత్రకండ ధర్మారావు, ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి.యల్లమిల్లి సురేష్ గురువులు కనకదుర్గ మరియు స్వర్ణ వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.ద

## ఐదేళ్ల సేవలకు ఘన సత్కారం.. ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మానం




**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 1:** గత ఐదేళ్లుగా ప్రజల సంక్షేమం, మండల అభివృద్ధికి కృషి చేసిన ప్రజాప్రతినిధుల సేవలను మండల అధికారులు అభినందించారు. గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ఎంపీడీవో బీహెచ్‌వీ రమణబాబు అధ్యక్షతన ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదేళ్లపాటు మండల పరిషత్ అధ్యక్షురాలిగా (ఎంపీపీ) సేవలందించిన బోయిని కుమారితో పాటు పలువురు ఎంపీటీసీ సభ్యులను అధికారులు ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులుగా తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు, సీఐ సుధాకర్, ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చేయడంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలై ప్రజలకు మరింత మేలు జరుగుతుందని తెలిపారు. అనంతరం పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న ఎంపీపీ బోయిని కుమారి, ఎంపీటీసీ సభ్యులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. వారి సేవలను అధికారులు అభినందించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది రాజకీయ నాయకులు బొబ్బిలి లక్ష్మణ్, బోండ్ల చిరంజీవి, రామకృష్ణ పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు తారు రోడ్డు కూటమి ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి తారు రోడ్డు.

**ముసిరిపాడు గ్రామంలో కోటి రూపాయలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన**



**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 1:** అల్లూరి సీతారామ జిల్లా హుకుంపేట మండలం చీకుమాదుల పంచాయతీ ముసిరిపాడు గ్రామంలో అరకు ఇన్చార్జ్ ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సీయ్యారి.ధోన్నుదొర ఆదేశాల మేరకు చికుమదుల సంత నుండి ముసిరిపాడు గ్రామం వరకు దాదాపు కోటి రూపాయలు వ్యయంతో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణం పనులు శంకుస్థాపన చేశారు ఈ యొక్క కార్యక్రమాన్ని హుకుంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శతక.బొంజు బాబు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడంతో పాటు గ్రామ అభివృద్ధికి హార్దిక కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని అన్నారు స్థానిక ప్రజలతో ఎన్నో ఏళ్లుగా ముసిరిపాడు చీకుమాదుల పంచాయతీ ముసిరిపాడు గ్రామం లో ఎదురుచూస్తున్నా ఈ రహదారి నిర్మాణం ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు అధికారులు గ్రామ పెద్దలు మహిళలు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆర్.వి. నగర్‌లో ఘనంగా అంతర్జాతీయ కాఫీ దినోత్సవం

**మన్యం కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు.. రైతులను ప్రోత్సహించాలి**



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 1:** మండల పరిధిలోని ఆర్.వి. నగర్ ప్రాంతీయ కాఫీ పరిశోధన కేంద్రంలో అంతర్జాతీయ కాఫీ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కాఫీ బోర్డు అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు, స్థానిక సీఐ సుధాకర్, ఎస్ఐ సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన్యంలో పండుతున్న కాఫీకి దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా మంచి గుర్తింపు ఉందన్నారు. నాణ్యమైన కాఫీ ఉత్పత్తి, దిగుబడుల పెంపులో కాఫీ పరిశోధన కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కాఫీ సాగులో రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు వారిని అన్ని విధాలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కాఫీ సాగు అభివృద్ధితో గిరిజన రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు లభిస్తాయని, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాఫీ పరిశోధన కేంద్రం ఆఫీసర్ ఇన్‌చార్జ్ సునీల్ బాబు, జేఎల్ఓ నాగేశ్వరరావు నాయక్, ఏఈఓ రమేష్, ఈఐ శశి ప్రియ నివేదిత, కాఫీ బోర్డు సిబ్బంది, స్థానిక కాఫీ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివాజీ నగర్ లో ఘనంగా 'ఏక్ తారీఖ్, ఏక్ ఘంటా'

**పరిశుభ్రతే ప్రతి ఒక్కరి బాధ్యత - మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత, వార్డు అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు**

**విశాఖ తూర్పు,పెన్ పవర్ అక్టోబరు 1**:స్వచ్ఛ భారత్ లో భాగంగా జీవీఎంసీ 13వ వార్డు శివాజీ నగర్-2 సచివాలయం వద్ద 'ఏక్ తారీఖ్, ఏక్ ఘంటా, ఏక్ సాత్' కార్యక్రమం నిర్వహించారు.
ఇన్ చార్జి శానిటరీ ఇన్ స్పెక్టర్ ఒమ్మి చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన శ్రమదానంలో వార్డు మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ,వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,పార్లమెంట్ అధికార ప్రతినిధి పొత్రకండ ధర్మారావు పాల్గొన్నారు. సచివాలయ పరిసరాల్లో చెత్తను తొలగించి శుభ్రం చేశారు.పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని నాయకులు పేర్కొన్నారు.
కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సతీష్, వార్డు ప్రధాన కార్యదర్శి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, యువత అధ్యక్షుడు శ్రీను,సురేష్, వడ్డీ నాగరాజు, శానిటేషన్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు.

- పోషణ మాసం-2026 అవగాహన ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్.
- జిల్లేడు ద్రావణం తయారీతో పాటు పోషణ మాసం అవగాహన ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 01 పెన్ పవర్.**ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంటలను సాగు చేసుకునేలా అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మండలం చాపరాయిబిన్నిడి గ్రామంలో రైతులతో కలిసి ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో సామూహికంగా 200 లీటర్ల జిల్లేడు ద్రావణాన్ని తయారు చేశారు.ఈ సందర్భంగా జిల్లేడు ద్రావణం తయారీ విధానం, పంటలకు వినియోగించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు.వరి పంటలో వచ్చే చిన్నచిన్న చీడపీడలు, తెగుళ్ల నివారణకు జిల్లేడు ద్రావణం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాలు తక్కువగా కురవడం,వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వరి పంటలో ఏర్పడే కొన్ని పోషక లోపాలను నివారించేందుకు కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా దీనిని వినియోగించుకోవచ్చని సూచించారు.వరి పంట పొట్ట దశలో జిల్లేడు ద్రావణాన్ని తయారు చేసుకుని రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు రసాయనాలపై ఆధారపడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి తక్కువ ఖర్చుతో సాగు చేపట్టి, ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం అదే గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ భద్రగిరి,సెక్టార్ రేగిడి ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవం, పోషణ మాసం-2026 సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొని ర్యాలీని ప్రోత్సహించారు. చిన్నారులు,గర్భిణీలు,బాలింతలు,కుటుంబాల్లో పౌష్టికాహారం,ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే పోషణ మాసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు."మన అంగన్వాడీ -- మన బాధ్యత" అనే సందేశంతో పాటు "పోషకాహారం -- ఆరోగ్యం -- ఆరోగ్యకరమైన సమాజం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ధర్మరాజు,వ్యవసాయ శాఖ అధికారి శంకర్రావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,ఎంపిడిఓ శ్రీనివాసరావు,డిప్యూటీ తహసీల్దార్ శేఖర్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇళ్ల వద్దకే ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ



ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 01 పెన్ పవర్.**పేదలు,వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులు తదితర వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు.గుమ్మలక్ష్మీపురం మండలం చాపరాయిబిన్నిడి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ నగదును అందజేయడంతో పాటు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సామాజిక పింఛన్లను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు.పింఛన్ కోసం వృద్ధులు,దివ్యాంగులు,వితంతువులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ఇంటి వద్దకే పింఛన్ అందించే విధానాన్ని అమలు చేస్తోందన్నారు.సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం,పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ధర్మారాజు,మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు,డిప్యూటీ తహసీల్దార్ శేఖర్,సచివాలయ సిబ్బంది,కూటమి నాయకులు,కార్యకర్తలు,అధికారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చింతలూరు పాఠశాలకు సదుపాయాల కరువు..

- 71 మంది చిన్నారుల భవిష్యత్తుపై శ్రద్ధ ఏది?"
- చింతలూరు పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- కూడ రామకృష్ణ, జనసేన పెదబరడ పంచాయతీ అధ్యక్షులు



**చింతపల్లి , పెన్ పవర్, అక్టోబర్ 01:**చింతలూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని జనసేన పార్టీ పెదబరడ పంచాయతీ అధ్యక్షుడు కూడ రామకృష్ణ ప్రభుత్వ అధికారులను కోరారు. 50 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఈ పాఠశాలలో ప్రస్తుతం 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 71 మంది చిన్నారులు విద్యనభ్యసిస్తున్నప్పటికీ, కనీస సదుపాయాల కొరత కొనసాగడం ఆందోళన కలిగిస్తోందన్నారు.ప్రధానంగా పాఠశాలలో బోర్‌గానీ, కొళాయి నీటి కనెక్షన్‌గానీ లేకపోవడంతో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలలో టాయిలెట్లు ఉన్నప్పటికీ వాటికి నీటి సదుపాయం లేకపోవడంతో వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి ఉందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కూడా ఉండటంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.పాఠశాలలోని పాత భవనాలను తొలగించి, విద్యార్థుల భద్రతకు అనుగుణంగా అవసరమైన కొత్త భవనాలను నిర్మించాలని రామకృష్ణ కోరారు. చింతలూరు గ్రామం పివిటిజి గ్రామం కావడంతో ఇక్కడి గిరిజన చిన్నారుల విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల ట్రైబల్ వెల్ఫేర్ పరిధిలో కొనసాగుతున్నప్పటికీ, మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు.ప్రస్తుతం చింతలూరు పాఠశాలలో చదువుతున్న 71 మంది విద్యార్థులతో పాటు గ్రామానికి చెందిన మరో 70 నుంచి 80 మంది వరకు విద్యార్థులు సరైన సదుపాయాలు లేక సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని కృష్ణాపురం పాఠశాలకు, లోతుగడ్డ జంక్షన్‌లోని పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. చింతలూరు పాఠశాలకు తాగునీరు, టాయిలెట్లకు నీటి సదుపాయం, సరిపడా ఉపాధ్యాయులు, సురక్షితమైన భవనాలు కల్పిస్తే బయట పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులు తిరిగి చింతలూరు పాఠశాలలోనే చదువుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు కూడా ఇక్కడికి వచ్చే అవకాశం ఉండటంతో పాఠశాల మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.చింతలూరు పాఠశాల సమస్యను కేవలం 71 మంది విద్యార్థుల సమస్యగా చూడకుండా, భవిష్యత్తులో చుట్టుపక్కల గ్రామాల గిరిజన చిన్నారులకు కూడా ఉపయోగపడే విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయాలని రామకృష్ణ కోరారు. అధికారులు వెంటనే పాఠశాలను పరిశీలించి తాగునీటి సదుపాయం, టాయిలెట్లకు నీటి కనెక్షన్, అవసరమైన స్థాయిలో ఉపాధ్యాయుల నియామకం, పాత భవనాల స్థానంలో కొత్త భవనాల నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతంలోని చిన్నారులకు ఇతర ప్రాంతాల విద్యార్థులతో సమానంగా సురక్షితమైన, మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా అధికారులు భావించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## దొంగతనాల నివారణకు అప్రమత్తంగా ఉండండి

- ప్రజలకు నర్సీపట్నం టౌన్ పోలీసుల విజ్ఞప్తి
- ఎల్. హెచ్. ఎమ్. ఎస్. సేవను వినియోగించుకోండి



**నర్సీపట్నం, పెన్ పవర్ (అక్టోబర్ 01) :** నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టౌన్ పోలీసులు సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు నర్సీపట్నం పట్టణ పరిధిలో ఆటో ద్వారా మైక్ ప్రచారం నిర్వహిస్తున్నారు.
ఇళ్లకు తాళాలు వేసి ఊరికి లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో తమ ఇంటి వివరాలను సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి ఎల్. హెచ్. ఎమ్. ఎస్. సేవను వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇంటి తలుపులు, కిటికీలను సక్రమంగా లాక్ చేసుకోవడంతో పాటు వీలైనంతవరకు సి సి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. దొంగతనాల నివారణలో ప్రజల అప్రమత్తత కీలకమని పోలీసులు పేర్కొన్నారు. ప్రజలు ఎల్. హెచ్. ఎమ్. ఎస్. సేవను సద్వినియోగం చేసుకుని తమ ఇళ్ల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని టౌన్ సిఐ గఫూర్ సూచించారు.

## కోడిపందాలు రాయుళ్లు అరెస్ట్



**ఆనందపురం: పెన్ పవర్ అక్టోబర్ 01,**ఆనందపురం మండలం దుక్కవానిపాలెం సమీపంలో ఐఏఎం ప్రహరీ గోడ పక్కన కోడిపందాలు ఆడుతున్న 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఆనందపురం సీఐ ఎర్రం నాయుడు కు అందిని సమాచారం మేరకు ఎస్ఐ హరీష్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా డబ్బులు పందెంగా పెట్టి కోడిపందాలు ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నాలుగు కోడి పుంజులు, రూ.1,950 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసును సీఐ ఎర్రం నాయుడు పర్యవేక్షణలో హెడ్ కానిస్టేబుల్ పార్థసారథికి అప్పగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## పింఛన్లు పంపిణీతో ఆర్థిక భరోసా

మండల తెలుగు రైతు అధ్యక్షుడు కిముడు ఉర్డోబ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 01.**మండలంలో గల దోడిపుట్టు పంచాయితీ, దొడిపుట్టు, గోతోర్మండ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శితో కలిసి సామాజిక పింఛన్లు పంపిణీ చేసినట్లు మండల తెలుగు రైతు అధ్యక్షుడు కిముడు ఉర్డోబ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. వృద్ధాప్యంలో ఎవరిమీద ఆధారపడకుండా తమ సొంత ఖర్చుల కోసం ఇతరులను యాచించాల్సిన అవసరం తప్పుతుందన్నారు. వృద్ధులకు వచ్చే మోకాళ్ళ నొప్పులు, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల మందుల ఖర్చులకు ఈ డబ్బులు ఎంతో సహాయపడతాయని, కుటుంబంలో లేదా సమాజంలో ఎవరిపైనా భారం కాకుండా, తమకుంటూ ఒక స్థిరమైన నెలవారీ ఆదాయం ఉండటం వల్ల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరుగుతాయనీ పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి భరోసా.



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 01 పెన్ పవర్.** మండలంలో అచ్చబ గ్రామంలో ఓ నిరుపేద కుటుంబానికి భరోసా కల్పించిన ఎమ్మార్వో రంజిత్ కుమార్,గుమ్మలక్ష్మీపురం మండలం అచ్చబ గ్రామానికి చెందిన గణేష్ భార్య సంధ్య వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు వారికి కనీస ఆధార్ కార్డు కూడా లేకుండా నివసిస్తున్నరు. విషయం తెలుసుకున్న ప్రధాన ఉపాధ్యాయుడు, సత్యనారాయణ,స్థానిక తాసిల్దార్ రంజిత్ కుమార్ కు సమాచారం అందించారు.ఆయన తక్షణమే స్పందించి ఆ కుటుంబాన్ని కార్యాలయంకు పిలిపించి నేరుగా విషయం తెలుసుకొని బాధిత కుటుంబాలకు ఆదుకునేందుకు సంబంధిత పత్రాలను స్వయంగా తాసిల్దార్ తీసుకున్నారు. అనంతరం వారికి నిత్యవసర వస్తువులు ఆర్థిక సాయం చేశారు.ఈ మేరకు తాసిల్దార్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ,మండలంలో ఇలాంటి సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకురావాల సూచిస్తూ,బాధ్యతగా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయుని అభినందించారు.ఈ కార్యక్రమలో తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీల్డ్ విజిట్, ఐడియా క్రియేషన్ కార్యక్రమం నిర్వహించిన వీఐఐటీ

**కూర్మన్న పాలెం:పెన్ పవర్,అక్టోబర్01** విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణ, డిజైన్ థింకింగ్, పారిశ్రామిక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో డిఐసిఈ ఇనిషియేటివ్లో భాగంగా ఫీల్డ్ విజిట్ అండ్ ఐడియా క్రియేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీఐఐటీకి చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ , కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ -- సైబర్ సెక్యూరిటీ విభాగాలు, వీసీఐఎస్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ, మల్కాపురం, విశాఖపట్నం మరియు కేంద్రీయ విద్యాలయ నం. 1, నౌసెనాబాగ్, విశాఖపట్నం పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు విజ్ఞాన్ ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్‌ను సందర్శించి, ఆవిష్కరణ, సృజనాత్మక ఆలోచన మరియు ఐడియా డెవలప్‌మెంట్‌పై ప్రాక్టికల్ అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో డా. కె. శ్రీనివాస నాయక్, ఎస్పీఓసీ, ఐడియా ల్యాబ్ ప్రొఫెసర్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగం, వీఐఐటీ ఏ, డా. చ. భరత్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్, సీఎస్ఈ-సీఎస్ విభాగం, వీఐఐటీ ఏ విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలు, పరిసరాల పరిశీలనను వినూత్న ఆలోచనలుగా ఎలా మార్చుకోవచ్చో విద్యార్థులకు వివరించారు. ఆవిష్కరణ ప్రక్రియలోని వివిధ దశలైన పరిసరాలను పరిశీలించడం, సమస్యలు మరియు అవకాశాలను



గుర్తించడం, ఆలోచనలను రూపొందించడం, సృజనాత్మకంగా ఆలోచించడం, సాధ్యమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సమస్యల గుర్తింపు, సృజనాత్మక ఆలోచన, అవకాశాల గుర్తింపు, పరిష్కారాల రూపకల్పన మరియు పారిశ్రామిక నైపుణ్యాలపై ఇంటరాక్టివ్ చర్చలు, కార్యకలాపాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలలకు చెందిన 7, 8, 9 మరియు 12వ తరగతులకు చెందిన మొత్తం 160 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ఆయా పాఠశాలల యాజమాన్యాలు, ఎస్పీఓసీలు, ఉపాధ్యాయులు చురుకైన సహకారం అందించారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ, మల్కాపురం ప్రిన్సిపాల్ సత్యజీత్ మిశ్రా; కేంద్రీయ విద్యాలయ నం. 1, నౌసెనాబాగ్‌కు చెందిన ఎస్పీఓసీలు ఆకృతి దూబే, సుధీర్ కుమార్ మైంగి; వి. సత్యం నాయుడు, ఆయా పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ మరియు ఏఐసీటీఈ ఆధ్వర్యంలో ప్రారంభమైన స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కార్యక్రమం పాఠశాల విద్యార్థుల్లో ఆవిష్కరణ, సృజనాత్మకత, డిజైన్ థింకింగ్, పారిశ్రామిక ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. డిఐసిఈ ఇనిషియేటివ్ ద్వారా వీఐఐటీ విద్యార్థులకు సమస్యల గుర్తింపు, ఆలోచనల రూపకల్పన నుంచి ప్రోటోటైప్ అభివృద్ధి, స్టార్టప్‌లపై అవగాహన, మేధో సంపత్తి హక్కులు , జిల్లా స్థాయి ప్రదర్శనలు మరియు డెమో డేస్‌లో ఆవిష్కరణలను ప్రదర్శించడం వరకు క్రమబద్ధమైన మార్గదర్శకత్వం మరియు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించేందుకు కృషి చేస్తోంది.ఈ కార్యక్రమం డా. జె. సుధాకర్, ప్రిన్సిపాల్, వీఐఐటీ; డా. కె. రోహిత్ కుమార్, హెడ్, సైబర్ సెక్యూరిటీ విభాగం; డా. ఆర్. ఉమా మహేశ్వరి, హెడ్, ఈసీఈ విభాగం; డా. ఎ. సంపత్ దక్షిణామూర్తి, హెడ్, వీసీఐఎస్ మరియు సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్, ఈసీఈ విభాగం; డా. బి. ఓంకార్ లక్ష్మీ జగన్, ఇన్‌చార్జ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్, ఈఈఈ విభాగం అరుణ, ఇన్‌చార్జ్, ఐఐసీ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్, సైబర్ సెక్యూరిటీ విభాగం మార్గదర్శకత్వం మరియు సహకారంతో నిర్వహించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com